నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
ఆదివారం | ఫిబ్రవరి 18, 2024 | www.navatelangana.com

ఆదర్శ రైతుగా మాలోతు రాంలాల్

నవతెలంగాణ-నల్లబెల్లి



ఆదర్శ రైతుగా మండలంలోని బిల్నాయక్ తండాకు చెందిన మాలోతు రాంలాల్ ఎంపిక చేసినట్లు ప్రసార భారతి ఇండియన్ పబ్లిక్ సర్వీస్ బ్రాండ్ కాస్ట్ ఆకాశవాణి వరంగల్ అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ లోని వ్యవసాయ పరిశోధన కార్యాలయంలో సంబంధిత వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు రాంలాల్‌ను ఆదర్శ రైతుగా గుర్తించి ఘనంగా సన్మానించడంతోపాటు ప్రశంస పత్రాన్ని, జ్ఞాపికను అందించారు.

వ్యవసాయ రంగంలో వెనుకబడిపోతున్న కారణాల్లో ఆదర్శంగా రామ్ లాల్ బహుత్న రీతిలో కూరగాయల సాగు, పంటల సాగులో అంతర్గత పంటలను పండించి పలువురు రైతులకు ఆదర్శంగా నిలిచాడని వ్యవసాయ శాఖ అధికారులు అభినందించారు.

కొనసాగుతున్న ఎస్ఎస్‌సి ఇంటర్నల్ మార్కుల పరిశీలన

నవతెలంగాణ-నెక్కొండ



నెక్కొండ విద్యాశాఖ మండల నోడల్ అధికారి బి.రవికుమార్ ఆధ్వర్యంలో ఎస్ఎస్సి ఇంటర్నల్ మార్కుల వెరిఫికేషన్ బృందం సభ్యులు బి.శ్రవణ్ కుమార్, కే.ఇమ్మానుయేలు శనివారం మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించా రు. మార్చిలో జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అభ్యసన సామర్థ్యాలకు అనుగుణంగా పాఠశాలల్లో కేటాయించిన ఇంటర్నల్ మార్కుల రికార్డులు తనిఖీ చేశారు. రికార్డుల ప్రకారంగా మార్కుల నమోదును పరిశీలించారు. విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే పదవ తరగతి పరీక్షల మార్కుల కేటాయింపు పకడ్బందీగా జరగాలని హెచ్ఎంలు, ఉపాధ్యా యులకు సూచిం చారు. కార్యక్రమంలో పెద్దకొర్పోల్ హెచ్ఎం వెంకటేశ్వర్ రెడ్డి, కేజీబీవీ స్పెషల్ అధికారి రజిత, సిఆర్పి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరణ

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా జి.సంధ్యారాణి శనివా రం బాధ్యతలు స్వీకరించారు. ఆర్డీఓ వాసుచంద్ర పరిపాలనా ధికారి శ్రీకాంత్, కలెక్టర్ కార్యాలయ పర్యవేక్షకులు, సంబంధిత రెవెన్యూ అధికారులు సిబ్బంది పుష్పగుచ్చాలు అందించి అదనపు కలెక్టర్‌ను స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో రెవెన్యూ పరమైన అంశాలపై, ఎన్నికల విధులపై జిల్లా కలెక్టర్ సలహాలు సూచనలు పాటిస్తూ అధికారుల సమన్వయంతో చేసుకుంటూ సమర్థవంతమైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

భర్తను హతమార్చిన భార్య

నవతెలంగాణ-దుగ్గొండి



అనునిత్యం వేధింపులకు గురి చేస్తున్న భర్తను క్షణికావేశం తో భార్యచంపిన సంఘటన మండలం మైసంపల్లి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. మైసంపల్లి గ్రామానికి చెందిన జైరుపోతుల రాజు (45) మద్యానికి బానిసై కుటుంబ సభ్యులతో తరచు గొడవ పడుతూ ఉండేవాడు. భార్యను అనుమానిస్తూ వేధించేవాడు. శుక్రవారం రాత్రి రాజు తాగివచ్చి తన భార్య లక్ష్మిని డబ్బులు ఇవ్వమని గొడవపడ్డాడు. వేధింపులు భరించలేక అదే రాత్రి భార్య లక్ష్మీ తో పాటు కుమారుడు సూర్య, కూతురు మాధవి, అల్లుడు రాకేష్, చిన్నాన్న కొడుకు తరుణ్, ఐదుగురు కలిసి రాళ్లతో కొట్టి, వైరుతో ఉరివేసి చంపారు. మృతుడి పెద్ద కుమారుడు జేరుపోతుల ప్రశాంత్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పరమేశ్వర్ తెలిపారు.

ప్రజా కళలను కాపాడుకుందాం

నవతెలంగాణ-నెక్కొండ



కల కోసంకాదు కల ప్రజలకోసం అని నమ్మిఎంతో మంది ప్రజా కళాకారులు కొవ్వొత్తులా కరిగిపోతూ సమాజానికి వెలుగునిస్తూ వారు మాత్రం చాలీచాలని జీవితాలతో బ్రతుకులు ఎల్లదీస్తు సమాజానికి కళలు జీవితంలో అంతర్భాగమేనని ప్రజానాట్య మండలి నిర్మాణ బాధ్యులు గన్నారపు రమేష్ అన్నారు. నెక్కొండలో శిక్షణ శిబిరాలు సందర్శించి ప్రజానాట్యమండలి జెండా ఆవిష్కరించి మాట్లాడారు. అంతరించిపోతున్న ప్రజా కళలను కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని, పల్లె సుద్దులు, గొల్ల సుద్దులు, ఉగ్గు కథ, బుర్రకథ, పద్యనాటకాలు, నాటకాలు అంతరించి పోతున్న తరుణంలో కళాకారులను వెలికి తీసి అభ్యుదయ భావాలు గల దేశభక్తి ఇమిడించి దుష్ప్రవర్తన గలవైపు వెళ్లకుండా యువతను మంచి మార్గంలో నడిపించే ఉద్దేశంతో ఈ శిక్షణ శిబిరాలు ఉపయోగపడయన్నారు. సిపిఐ మండల కార్యదర్శి కందీక చెన్నకేశవులు మాట్లాడుతూ గ్రామీణప్రాంత కళలు అంతరించిపోతున్న నేపథ్యంలో కలలను వారికి అనుభవించి బ్రాహ్మణీయ బాబాజాలం వైపు వెళ్ళనీయకుండా యువతను పోరాటాల వైపు మళ్లించాలనే ఉద్దేశంతో ఈ శిక్షణ శిబిరము ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు దామెర కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి రాంపల్లి నరేష్, జిల్లా కళాకారులు సుమలత, మైదం యాకయ్య, నీరేటి రజిత, ఎండి.ఫయాజ్, సింగం వెంకటలక్ష్మి, గబ్బెట ఎల్లయ్య, పేరం ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకోసం ప్రత్యేక చట్టాలు : సీఐ

నవతెలంగాణ-గీసుగొండ



మహిళల కోసం ప్రత్యేక చట్టాలు వచ్చాయని వాటిపై అవగాహన కలిగి వుండి తెలియని వారికి తెలియ చెప్పే విధంగా సన్నద్ధం కావాలని విద్యార్థినిలను ఉద్దేశించి సీఐ జి.బాబులాల్ అన్నారు. మహిళా శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ విద్యార్థినీలు పోలీస్‌స్టేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మహిళల భద్రతకోసం షీటీమ్ ప్రత్యేకంగా ఏర్పాటు చేశారని, అదేవిధంగా నిర్భయ అక్ట్,సైబర్ నేరాలపై,ఫ్రెండ్లి పోలీసింగ్ విధానంపై వారికి అవగాహన కల్పించామని ఆయన తెలిపారు. ఏదైనా సమస్య (ఆపద)వచ్చినప్పుడు ఉంటేనే 100కు ఫోన్‌చేయాలని విద్యార్థినీలకు తెలియపరిచడం జరిగిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకన్న, ఎస్ఎఫ్ ల్ సుజాత,అగన్వాడి టీచర్ వి నిర్మల,కే నిర్మల, ఆశవర్కర్ రజిత,స్కూల్ పి.ఈటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నీటిఎద్దడి నివారణపై సమీక్ష

నవతెలంగాణ-పర్వతగిరి



మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయ తీ కార్యదర్శులకు ఫీల్డ్ అసిస్టెంట్లకు వేసవి కాలం సమీపిస్తున్న దృష్ట్యా శనివారం ఎంపీడీవో శంకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా నర్సరీల్లో షేడ్‌నెట్‌లు వెంటనే ఏర్పాటు చేసి అన్నిబ్యాగుల్లో విత్తనాలు పెట్టాలని, ఉపాధి హామీ కూలీలను ప్రతి జీపీ నుండి 100 మంది వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపా రు. అనంతరం ఎంపీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే వేసవి కాలంలో నీటి ఎద్దడి రాకుండా మంచినీటి పైపులైన్ల మరమ్మతు చేయించి వేసవిలో నీటిఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం ఏపీవో సుశీల్ కుమార్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఉపాధి హామీకి వచ్చే ఆర్థిక సంవత్సరానికి సరిపడా సెల్ఫ్ ఆఫ్ వర్క్స్ తయారు చేసుకోవాలని తెలిపారు.

29 వరకు ఈకేవైసీ నమోదు చేసుకోవాలి

జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శివ ప్రసాద్ రెడ్డి

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ జిల్లాలోని రేషన్ కార్డ్ దారులు ఫిబ్రవరి 29 లోపు ఈ కేవైసీ నమోదు చేసుకోవాలని, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శివప్రసాద్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి నెల సంబంధించిన బియ్యం పంపిణీ గడువు ఈనెల 18వ తేదీ వరకు పెంచామన్నారు.

మేడారం జాతరకు 6వేల బస్సులు..15 వేల మంది సిబ్బంది

- **30 లక్షల భక్తుల చేరవేతే లక్ష్యం..**



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

మేడారం జాతరకు 6వేల ఆర్టీసి బస్సులను అధికారులు ఏర్పాటు చేశారు. జాతరకు 30 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేసిన అధికారులు ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉమ్మడి వరంగల్, కరీంనగర్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల నుండి పెద్దసంఖ్యలో భక్తులువస్తారని ఆర్టీసి అధికారులు అంచనా వేశారు. ఈ మేరకు అన్నిఏర్పాట్లు పూర్తి చేశారు. 51ట్రాఫిక్ జనరేటింగ్ పాయింట్లను గుర్తించింది. క్యాంపులను ఏర్పాటు చేసి ప్రజల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశారు. జాతరలో 15 వేల మంది సిబ్బందితో సేవలనందించడానికి ఆర్టీసి సిద్ధమైంది.

మేడారం జాతరకు ఈనెల 18 నుండి ఆర్టీసి బస్సులు నిత్యంనడపడానికి రంగం సిద్ధమైంది. ఈ మేరకు శనివారం మేడారంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క ఆర్టీసిబస్టాండ్‌ను ప్రారం భించింది. ఆదివారం నుండి నిరంతరంగా బస్సులను ఈనె ల 25వ తేదీ వరకు నడపనున్నారు. జాతర ఈనెల 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు జరుగనుంది. హైదరా బాద్ ఎంజిబిఎస్, ఉప్పల్ క్రాస్‌రోడ్డులో క్యాంపులను ఏర్పాటు చేశారు.

55 ఎకరాల్లో బస్టాండ్, బేస్ క్యాంప్

మేడారంలో 55ఎకరాల విస్తీర్ణంలో తాత్కాలిక బస్టాండ్ తో కూడిన బేస్ క్యాంప్‌ను ఆర్టీసి అధికారులు ఏర్పాటు చేశారు. ఈ బేస్‌క్యాంప్‌లో సిబ్బందికి వసతి, భోజనసౌకర్యం కల్పించడంతోపాటు భక్తులను గమ్యస్థానాలకు చేర్చేందుకు 7 కిలోమీటర్ల పొడవునా 51 క్యూలైన్లను ఏర్పాటు చేశారు. తాడ్వాయి, కామారంలో దాదాపు 30 ఎకరాల విస్తీర్ణంలో 5 చోట్ల 2వేల బస్సుల కోసం పార్కింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేయడం జరిగింది. తిరుగు ప్రయాణంలో టికెట్ల జారీ కోసం తాడ్వాయిలో 7ఎకరాల స్థలంలో ఎమర్జెన్సీ టికెట్ ఇష్యూయింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

మూడు గ్యారేజీల ఏర్పాటు

జాతరలో భాగంగా బస్సుల మెయింటెనెన్స్ కోసం గట్టమ్మ తల్లి దేవాలయం, మేడారం, పస్రాలలో గ్యారేజీలను ఏర్పాటు చేశారు. బస్సులలో ఎలాంటి సాంకేతిక లోపాలు ఉత్పన్నమైనాఈ మూడు గ్యారేజీలలో వాటిని మరమ్మతులు చేసి మళ్లీ వినియోగించుకోనున్నారు.

ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో సమ్మక్క-సారలమ్మల ప్రసాదం

మేడారం సమ్మక్క-సారలమ్మల జాతరకు వెళ్లలేని భక్తుల కోసం ఆర్టీసి అధికారులు ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో ప్రసాదం పంపించడానికి కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దేవాదాయశాఖతో ఈ మేరకు ఆర్టీసి లాజిస్టిక్స్ విభాగం ఒక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు దేవస్థానం నుంచి అమ్మవార్ల ప్రసాదంతోపాటు పసుపు, కుంకుమలను భక్తులకు ఆర్టీసిసంస్థ అందచేయనుంది. జాతర ఈనెల 21వ తేదీ నుండి 24వతేదీ వరకు జరుగనున్నందున ఆన్‌లైన్‌లో గాని ఆఫ్‌లైన్‌లలోగాని అమ్మవార్ల ప్రసాదాన్ని భక్తులు బుకింగ్ చేసుకునే సదుపాయాన్ని ఆర్టీసికల్పించింది.

భక్తులు రూ.299 చెల్లించి సమీపంలోని ఆర్టీసి లాజిస్టిక్స్ (కార్గో) కౌంటర్లలో, పీసీసీ ఏజెంట్లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌ల వద్ద మేడారం ప్రసాదాన్ని బుక్ చేసుకోవచ్చు. https://rb.gy/q5rj68 లింక్‌పై క్లిక్ చేసిగాని లేదా పేటీఎం, ఇన్‌సైడర్ యాప్‌లోనూ అమ్మవార్ల ప్రసాదాన్ని ఆర్డర్ ఇవ్వవచ్చు. ప్రసాదాన్ని బుక్ చేసుకున్న భక్తులకు మేడారం జాతర అనంతరం నేరుగా వారి ఇంటికే ప్రసాదాన్ని ఆర్టీసి సిబ్బంది అందచేస్తారు.

సమాజంలో స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

- **వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



నవతెలంగాణ-కాశిబుగ్గ

సమాజంలో స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా అన్నారు. నగరంలోని దేశాయిపేట రోడ్డులో గల ఓయాసిస్ పబ్లిక్ స్కూల్ లో శనివారం జన్ను పరంజ్యోతి ఫౌండేషన్, మన అమెరికా తెలుగుసంఘం (మాట)సంయుక్తఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని సీపీముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో పుట్టి విదేశాలలో స్థిరపడి తన మాతృభూమి ప్రజల కోసం వైద్య శిబిరాలు నిర్వహించడం ఇతరులకు స్ఫూర్తిదాయకమన్నారు. విద్యార్థులు బాల్యదశలోనే ఉపాధ్యాయులు చెప్పే విషయాల పట్ల శ్రద్ధ వహించినట్లయితే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారన్నారు. అనంతరం జన్ను పరంజ్యోతి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ జన్ను పరంజ్యోతి మాట్లాడుతూ సమాజంలో వివిధ చెడు అలవాట్లతో ఐదు రకాల క్యాన్సర్లు ప్రాణాంతకంగా మారుతున్నాయని అన్నారు. క్యాన్సర్‌బారిన పడకుండా ఉండాలంటే క్యాన్సర్‌పై అవగాహన పెంచుకొని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్యాన్సర్ చికిత్సలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్న వ్యా ధిగ్రస్తుల సంఖ్య మాత్రం తగ్గడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తొలి దశలోనే క్యాన్సర్ నిర్ధారణ అయితే చికిత్స ద్వారా జీవితకాలన్ని పొడిగించవచ్చుననే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

అనంతరం మన అమెరికా తెలుగు సంఘం వ్యవస్థా పక సలహాదారు సామల ప్రదీప్ మాట్లాడుతూ మనం ఎదుగుతూ సామాన్యుల హితం కోసం చేతనైన సహాయం చేయాలని ఉద్దేశంతో మాట ను ఏర్పాటు చేసి రెండు తెలుగు రాష్ట్రాలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాగా ఈవైద్య శిబిరంలో సుమారు 800 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ధనుంజయ్ మాట సేవా కార్యక్రమాలకు రూ.లక్ష నగదును అందించారు. కార్యక్రమంలోమాట అధ్యక్షుడు గానగోని శ్రీనివాస్, కోఆర్డినేటర్ విజయ భాస్కర్ రెడ్డి, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ జన్ను కిరణ్‌కుమార్, ఒయాసిస్ పూర్వ విద్యార్థులు దినేష్, వైద్యులు చంద్ర,మాదాసి ప్రణయ్, ప్రహర్ష, రిటైర్డ్ ఎంఈఓ సదానందం, బన్ను ఆరోగ్యద సేవా సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆడపిల్లలను స్వాగతించి కాపాడుకోవాలి : డీడబ్ల్యుడీవో



నవతెలంగాణ-సుబేదారి

ఆడపిల్లలను స్వాగతీద్దాం,ఆడ పిల్లలను కాపాడుదాం అని హనుమకొండ జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి కె. మ ధురిమ అన్నారు.హనుమకొండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్‌లో బేటి బచావో బేటి పడావో కార్యక్రమమును సూపర్ వైజర్ వనజ దేవి అధ్యక్షతన నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిడబ్ల్యుడిఓ మధురిమ మాట్లడు తూ ఆడపిల్లలను అందరూ స్వాగతించాలని ఆడపిల్లలు కన్న తల్లిదండ్రులు శ్రీను, శ్రీదేవి లకు శుభాకాంక్షలు తెలియజేశా రు. సుకన్య సమృద్ధి యోజన పథకం కింద పాపకు డబ్బులు పొదుపు చేయమని సూచించారు. పిల్లలను గవర్నమెంట్ స్కూల్‌లకు పంపాలని, తల్లులు పిల్లలు మంచి పోషకాహా రం తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి సూపర్ వైజర్స్ రాజ్యలక్ష్మికవిత, ఐసిపియస్ శ్రీనివాస్, డిహెచ్ఈడబ్ల్యు స్వర్ణలత, అంగన్వా డీ టీచర్స్ కవిత, సరస్వతి, అనిత, శిరోమణి, రజిత హేమలత, పద్మ, సరోజ, ఆయాలు పాల్గొన్నారు.

గమ్యాన్ని ముద్దాడిన కార్యసాధకుడు కేసీఆర్ : పెద్ది

నవతెలంగాణ-నర్సంపేట





తెలంగాణ సృష్టి కర్త గమ్యాన్ని ముద్దాడే కార్యసాధకుడు కేసీఆర్ అడుగుజాడల్లో బీఆర్ఎస్ శ్రేణులు కొనసాగుతారని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలో కేక్ కట్ చేశారు. బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ ఆధ్వర్యంలో మెగారక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూ ఉద్యమించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారో అదే స్థాయిలో సీఎంగా కొనసాగి సంపదను కూడా పెంచాడన్నారు. ఈ రక్తదానం చేసిన యువకులను, కార్యకర్తలను, బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, ఐఎంఎ మాజీ అధ్యక్షులు డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డికిని పెద్ది అభినందించారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, బీఆర్ఎస్ నాయకులు రాయిడి రవీందర్ రెడ్డి, నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ నల్లా మనోహరెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, పొన్నం మొగిళి, గోనె యువరాజు, యూత్ పట్టణాధ్యక్షులు రాయిడి దుశ్యంత్‌రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు వాసం కరుణ, చింతం విజయరాణి తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : మాజీ సీఎం కెసిఆర్ 71వ జన్మదిన వేడుకలు 55వ డివిజన్ భీమారంలో కార్పొరేటర్ జక్కుల రజితవెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ పాల్గొని కేకే కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రజిత వెంకటేశ్వ ర్లు, సిరంగి సునీల్, డివిజన్ అధ్యక్షులు అటికం రవీందర్ గౌడ్, రాయికంటి సురేష్, మచ్చ వెంకటస్వామి, అటికం శంకర్, శివ, శ్రీధర్, విజయ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : మాజీ సీఎం కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మండల పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి, జడ్పిటిసి పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి, ఎంపీపీ ఓడుగుల సునీత ప్రవీణ్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ చెట్టుపల్లి మురళీధర్ రావు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలోక్కొర్ల శ్రీనివాస్ గౌడ్, కొత్తపల్లి కోటిలింగాచారి, ఎంగిలి శివాజీ, తక్కెళ్ళపల్లి మోహన్ రావు, వైస్ ఎంపీపీ గందే శ్రీలత శ్రీనివాస్ గుప్తా, బట్ల పవన్, ఎంపిటిసి జన్ను జయరాజు, అజ్మీర లక్ష్మి రవీందర్, బొల్లా శ్రీలత రమేష్, రవీందర్, క్యాతం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : మండల కేంద్రంలో శనివారం కెసిఆర్ జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేసి వద్దులకు పిల్లలకు స్వీట్లు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రేవూరి, సుధాకర్ రెడ్డి, పాపని రవీందర్, కాంతాల కేశవరెడ్డి, పిఎసిఎస్ సొసైటీ డైరెక్టర్ నత్తి సుధాకర్, వీర్ల వెంకటరమణ, ఎండి అంకుష్ వంగాల భగవాన్ రెడ్డి, రేవూరి ప్రవీణ్ రెడ్డి, పెరుమాళ్ళ బిక్షపతి, పోగాకుల సంతోష్ గౌడ్, భాష బోయిన సాగర్, రేవూరి సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దామెర : మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను కేక్‌కట్ చేసి పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గండు రామకష్ణ, ఎంపీపీ కాగితాల శంకర్ ,వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, జడ్పిటిసి కల్పనా కష్ణమూర్తి, దామెర ఉప్పుల శంకర్, బత్తిని రాజు, కేతిపల్లి శ్రీధర్ రెడ్డి, పుల్యాల రఘుపతి రెడ్డి, కిన్నెర రమేష్, జన్ను సాంబయ్య తదితరులు అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : కేసీఆర్ జన్మదిన వేడుకలను శనివారం 14వ డివిజన్ బాలాజీ నగర్ జంక్షన్‌లో సయ్యద్ అబ్జల్, కాజీపేట దర్గా పాక్స్ మాజీ చైర్మన్ ఊకంటి వనం రెడ్డి కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముడుసు నరసింహ, కేతిరి రాజశేఖర్, గంధ్రతి భాస్కర్, జంగం రాజు, నవీన్, సురేందర్, విజయ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యారోగ్య సేవలు విస్తృతం చేయాలి

- **సబ్ సెంటర్‌లను ప్రారంభించాలని ఎంపీటీసీల డిమాండ్**

నవతెలంగాణ-నర్సంపేట



నిర్మాణాలు పూర్తయిన సబ్ సెంటర్ భవనాలను ప్రారంభించాలని ఎంపీటీసీలు డిమాండ్ చేశారు. శనివారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీ పీ మోతె కలమ్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు శాఖల ఏజెండా అంశాలపై చర్చించారు. వైద్యారోగ్య శాఖ అంశం ప్రస్తావనంలో భాంజీపేట పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ అరుణ్ మెరుగైన వైద్యారోగ్య సేవలు అందిస్తున్నామని నెలకు 2,500ల ఓపీ నమోదు అవుతుందని తెలిపారు. ముత్తోజీపేట, రాజుపేట ఎంపీటీసీలు సాంబరెడ్డి, భానోతు వీరన్న మాట్లాడుతూ వైద్య సిబ్బంది సేవలు మరింతగా మెరుగుపర్చాలన్నారు. వాక్సినేషన్ తదితర వైద్య సేవలపై సమాచారం ఉండడం లేదన్నారు. రాజుపేటలో సబ్ సెంటర్ నిర్మాణం పూర్తి అయినప్పటికీ ప్రారంభించకపోవడం సరైందికాదన్నారు. వెంటనే ప్రారంభించి వైద్య సేవలను అందించాలన్నారు.

దీనిపై చర్చసాగిన తదుపరి ఎంపీపీ మోతె కలమ్మ, ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ వైద్యారోగ్య సేవలు క్షేత్రసాయిలోకి తీసుకెళ్లడానికి ఏఎన్ఎం, ఆశాలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. పేద ప్రజలకు అన్నిరకాల వైద్యసేవలను అందించడానికి ప్రభుత్వం లక్ష్యంగా తీసుకుందని ఈ మేరకు సరైనసమాచారాన్ని చేరవయడంలో సిబ్బంది క్రియాశీలకంగా విధులను చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. టీహబ్ ద్వారా అన్ని రకాల రక్త,మూత్ర పరీక్షలను ఉచితంగా అందించబడుతు న్నా యని వాటిపై ప్రజలను అవగాహన పెంచడంలో సరైన రీతిలో వ్యవహరించక పోవడం సరైందికాదన్నారు. వెంటనేవైద్యాధికారి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. దీనిపై డాక్టర్ అరుణ్ త్వరలోనే సబ్‌సెంటర్ భవనాలను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఏఎన్ఎం, ఆశాల పనిని మెరుగుపర్చుతామని సమాధానం చెప్పారు. ఈ సభలో విద్యుత్, వ్యవసాయం, గ్రామ పంచాయతీ, మిషన్ భగీరథ తదితర ఇంజనీరు శాఖల అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కే.విశ్వప్రసాద్, ఎంపీవో సునిల్ కుమార్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

వ్యక్తిని కాపాడిన పోలీసులు...

నవతెలంగాణ-గీసుగొండ



కుటుంబ కలహాలతో రమేష్ (48) శనివారం కెనాల్లో దూకి ఆత్మహత్యకు ప్రయత్నించగా సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని స్థానికుల సహకారంతో వ్యక్తి ప్రాణాన్ని కాపాడిన సంఘటన గీసుగొండ మండలంలో చోటుచేసుకుంది. గీసుగొండ సీఐ జి.బాబులాల్ కథనం ప్రకారం ధర్మారంకు చెందిన పర్లపెల్లి రమేష్ అనే వ్యక్తి కుటుంబ కలహాలతో జీవితంపై విరక్తిచెంది ఆత్మహత్య చేసుకోవడానికి నర్సంపేట-వరంగల్ ప్రధాన రహదారిలో గీసుగొండ ఎస్సారెస్పీ కెనాల్‌లో దూకడంతో వాహనదారులు పోలీసులకు సమాచారం అందించగా దేవేందర్, వెంకన్నలు కెనాల్ కి పక్కన గుడిసెలు వేసుకొని నివసిస్తున్న ఓంకార్ కాలనీ వాసులు మల్లేష్, అనిల్, సంపత్ సహాయంతో కొట్టుకుపోతున్న రమేష్‌కి తాడు అందించి కాపాడారని తెలిపారు. అనంతరం రమేష్‌ని పోలీస్ ఠాణాకి తీసుకు వెళ్లి కౌన్సిలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యులకు అప్పజెప్పామని ఆయన అన్నారు.

పోలీసులంటే భయం వద్దు : ఎస్ఐ

నవతెలంగాణ-నల్లబెల్లి



పోలీసులు అంటే విద్యార్థినీలకు భయం వద్దని ఎస్ఐ నగేష్ అన్నారు. భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా జిల్లామహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులను పోలీస్ స్టేషన్ సందర్శించారు. పోలీస్ స్టేషన్ సందర్శన ముఖ్యఉద్దేశం బాలికల్లో పోలీస్‌స్టేషన్‌పట్ల ఉన్న భయాన్ని తొలగి వారికి ఎలాంటి సమస్యలు ఎదురైనా ధైర్యంగా ముందుకు వచ్చి పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చే విధంగా చైల్డ్ ఫ్రెండ్లీ వాతావరణం పరిచయం చేసే విధంగా ప్రోత్సహించడం జరిగిందన్నారు. అనంతరం విద్యార్థులకు బాల కార్మిక హక్కుల గురించి, వారి చట్టాల గురించి తెలిపి ఇలాంటి సమస్యలు ఎదురైన వెంటనే 100 కు డయల్ వివరాలు తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పావని, జండర్ స్పెషలిస్ట్ హర్షిత, పోలీస్ సిబ్బంది, హైస్కూల్ ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

మార్చి 9న లోక్ అదాలత్‌కు ఏర్పాట్లు



నవతెలంగాణ-ఎక్సైజ్ కాలనీ

మార్చి 9న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు హనుమకొండ జిల్లా ఇన్చార్జి ప్రధాన న్యాయమూర్తి, రెండవ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి బి.శ్రీదేవి అన్నారు. శనివారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు మార్చి 9వ తేదీ శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను హనుమకొండ జిల్లా కోర్టులో, పర్కాల మండల కోర్టులో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని తెలిపారు. కక్షిదారులు తమవీలును బట్టి తమ కేసులను రాజీ కుదుర్చుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో న్యాయమూర్తులు బి.శ్రీనివాసులు, డిఎల్ఎస్ఎ ఇంఛార్జి కార్యదర్శి జె.ఉపేందర్ రావు, వై.శ్యాంసుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యామందిర్ క్లాసెస్‌పై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నగరంలో విద్యా మందిర్ క్లాసెస్ యాజమాన్యానికి ఒకే బ్రాంచ్ కి మాత్రమే పర్మిషన్ ఉంటే నాలుగైదు బ్రాంచీలు ఏర్పాటు చేసుకొని అడ్మిషన్ ప్రక్రియ చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని వెంటనే పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంద ప్రమీల నరేష్, జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ అధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా మందిర్ క్లాసెస్ యాజమాన్యం విచ్చలవిడిగా ఫీజుల దోపిడీ నీ అరికట్టాలని డీఈవోను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సాయి బన్నీ, విక్రం సురేష్, బాబు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలి : కలెక్టర్ సిక్తాపట్నాయక్



నవతెలంగాణ-సుబేదారి

జిల్లాలో ఇంటర్మీడియట్, పదవ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఈనెల 28 తేదీన ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్, మార్చి 18 నుంచి ప్రారంభమయ్యే పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో శనివారం సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వార్షిక పరీక్షల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లను సిద్ధం చేస్తూ సమస్యాత్మక పరీక్ష కేంద్రాలను గుర్తించి అక్కడ పటిష్టమైన ఏర్పాట్లను చేయాలని, పోలీసు భద్రత పటిష్టంగా ఉండాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద సీసీ కెమెరాల నిఘా తప్పనిసరిగా ఉండాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి పొరపాట్లు జరగకుండా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని సూచించారు. అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్‌బందోబస్తు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ఆ శాఖ అధికారులకు సూచించారు. ఈ నెల 26వ తేదీన పరీక్షల నిర్వహణపై విద్యాశాఖ, పోలీస్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ఎ.గోపాల్ మాట్లాడుతూ ఈ నెల 28వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణకు వివిధశాఖల అధికారులు సహకరించాలని కోరారు. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను నిర్వహించే పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రాల తరలింపు సమయంలో పోలీసు భద్రత కావాలన్నారు.

పరీక్ష సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. విద్యార్థుల కోసం ఆర్టీసీ అధికారులు బస్సు సౌకర్యాలు కల్పించాలన్నారు.

సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎండీ. అబ్దుల్‌హై మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 12033మంది విద్యార్థులు పదో తరగతి వార్షిక పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పదో తరగతి వార్షిక పరీక్షల కోసం 68 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. వివిధ శాఖల అధికారుల సమన్వయంతో పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయనున్నట్లు పేర్కొన్నారు.

ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ, అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ మదన్ మోహన్ రావు, జిడబ్ల్యుఎంసి డిప్యూటీ కమిషనర్ రవీందర్, పోలీస్ శాఖ నుండి ఎసిపి కిరణ్ కుమార్, ఎస్సై కొమురెల్లి, రవాణాశాఖ ఎంవిఐ కె.వేణు, పోస్టల్ శాఖ ఇన్స్పెక్టర్ హరికష్ణ, ఆర్టీసీ ఏడీసీ వెంకట్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏడీఈ అశోక్, విద్యాశాఖ ఏసిజి చలపతిరావు, జిల్లా ట్రెజరీ శాఖ సీనియర్ అసిస్టెంట్ వినయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సమసమాజ స్థాపనకు కేవీపీఎస్ నిరంతరం కృషి

- డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణలో జిల్లాకలెక్టర్ సిక్తాపట్నాయక్



నవతెలంగాణ-హన్మకొండ

సమ సమాజ నిర్మాణానికి కేవీపీఎస్ కృషి చేస్తుందని హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. శనివారం కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేవీపీఎస్ డైరీ క్యాలెండర్ ను హన్మకొండ జిల్లా కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఏర్పడిన నాటి నుండి ఆత్మగౌరవం, సమానత్వం, కులనిర్మూలన లక్ష్యాలుగా అనేక ఉద్యమాలు నిర్వహించి, విజయాలు సాధించిందన్నారు. వాటిలో ముఖ్యంగా దళితులకు రెండెకరాల స్మశాన వాటిక స్థలం, కులాంతర వివాహితులకు నగదు ప్రోత్సాహం, ఎస్సీ,ఎస్టీ కమిషన్, 101 యూనిట్ల ఉచిత విద్యుత్ జీవో మరియు దళితులపై జరుగుతున్న దాడులు అత్యాచారాలకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటం నిర్వహిస్తుందని కొనియాడారు. భారత రాజ్యాంగ పరిరక్షణకు అంబేద్కర్ కలలుగన్న ఆశయ సాధనకోసం సమాజంలో నిచ్చెనమెట్ల కులవ్యవస్థను అంత మొందించుటకు, రాజ్యాంగంలోని హక్కులను సంపూర్ణంగా వినియోగించుటకు కేవీపీఎస్ శ్రేణులు రాజ్యాంగాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి, వివక్షకు గురయ్యే అన్ని వర్గాల ప్రజల చేత, విద్యార్థులు, యువజనులు, మహిళలకు రాజ్యాంగం పై అవగాహన శిబిరాలు నిర్వహించాలని కోరారు. రాజ్యాంగాన్ని అధ్యయనం చేయించి, ఆర్థిక, సామాజిక అంతరాలు లేని సమసమాజ స్థాపన కోసం కెవిపిఎస్ నిరంతరం ఇదే స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్, జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య, దూడపాక రాజేందర్, జిల్లా నాయకులు జేమ్స్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

మూడుసూత్రాలే ఉన్నత స్థానానికి ప్రామాణికాలు

- నాయిని విశాల్ ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ శ్రీగోధ



నవతెలంగాణ-ఎక్సైజ్ కాలనీ

విద్యార్థులు ఉన్నత స్థానంలో నిలవాలంటే ఆర్తి, స్ఫూర్తి, కీర్తి అనే మూడు సూత్రాలే ప్రామాణికమని నాయిని విశాల్ ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ నాయిని శ్రీగోధ అన్నారు. శనివారం వడ్డేపల్లి ప్రభుత్వ పింగళి మహిళా కళాశాల (స్వయంప్రతిపత్తి) లో మహిళాశిశు సంక్షేమశాఖ జిల్లా బాలలపరిరక్షణ విభాగం, నాయిని విశాల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసం రాబోయే పరీక్షలు సన్నద్ధత అంశంపై అవగాహన సదస్సు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్రమౌళి అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ శ్రీగోధ మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాలను సాధించడానికి విద్యార్థిని విద్యార్థులకు ఎన్నో అవరోధాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని అయితే ఆర్తి చెంది మహనీయుల స్ఫూర్తితో చదివితే కీర్తిపతాకం ఎగురవేస్తారన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్రమౌళి, కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కే సుజాత, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్ ప్రవీణ్ కుమార్‌లు మాట్లాడుతూ మొదటి గురువులు తల్లితండ్రులని తరువాత అధ్యాపకులేనని వారిచ్చే ప్రతి సూచన సలహా మేరకు నడుచుకోవాలని అన్నారు. నాయిని విశాల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు హైజీన్ కిట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుహాసిని, డాక్టర్ రామకృష్ణారెడ్డి, డాక్టర్ డిజే చారి, డాక్టర్ పార్వతి, డాక్టర్ రేణుక, డాక్టర్ స్నేహలత రెడ్డి, ఈవి సాత్విక, దీక్షితారెడ్డి, రాధిక, శిరీష తదితరులు పాల్గొన్నారు.

గుర్తింపు లేని సంఘాలపై చర్యలు తీసుకోవాలి

- డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గ్రేటర్ వరంగల్ నగరంలోని గుర్తింపు లేకుండా కొంతమంది విద్యార్థులుకాకున్నా మహనీయుల పేరుతో విద్యార్థి సంఘాలను ఏర్పాటు చేసుకొని ప్రైవేటు విద్యాసంస్థలను చందాల కోసం బెదిరించే వారిపై వరంగల్ సిపి దృష్టిపెట్టి చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి కోరారు. నవసమాజ నిర్మాణం కోసం మహనీయుల ఆశయం కోసం పనిచేస్తున్న ఆయా విద్యార్థి, యువజన సంఘాలు వ్యవస్థ మార్పు కోసం పనిచేస్తుంటే, దానికి భిన్నంగా కొంతమంది పబ్బం గడుపుకోవడం కోసం స్వార్థ ప్రయోజనాల కోసం, విద్యార్థులు కాకుండా విద్యార్థి నాయకులుగా చలమని అవుతూ బ్లాక్ మెయిల్‌లకు పాల్పడుతున్నారు. డబ్బులు ఇవ్వకుంటే విద్యాసంస్థల మీద ఫిర్యాదులు, ధర్నాలు నిర్వహించడం ఆన వాయితీగా మారుతుందని, ఇలా చేస్తున్న వారిపై వరంగల్ పోలీస్ కమిషనర్ దృష్టి పెట్టి వారి మీద చర్యలు తీసుకోవాలని తిరుపతి విజ్ఞప్తి చేశారు.

19 నుండి డీహెచ్‌పీఎస్ జాతీయ సమావేశాలు



నవతెలంగాణ-హనుమకొండ

ఫిబ్రవరి 19,20 తేదీలలో జరిగే దళిత హక్కుల పోరాట సమితి జాతీయ కౌన్సిల్ సమావేశం జయప్రదం చేయుటకై శనివారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ కార్యాలయంలో కరపత్రం విడుదల చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి దళితహక్కుల పోరాట సమితి హను మకొండ జిల్లా అధ్యక్షులు నిమ్మల మనోహర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆందోళన పోరాటాలను నిర్వహిం చుటకు భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకొని దేశవ్యాప్తంగా నిర్మూలన ప్రతిష్టను పెంపొందించుకోవడానికి దళిత హక్కుల పోరాట సమితి హనుమకొండ జిల్లా సమితి డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి రొంటాల దేవా, దోమ కొమురయ్య, మాదారపు రాజయ్య, గోల్కొండ రవి ,గోల్కొండ పరమేష్, సదరం సారయ్య, దాసి స్వరూప, ఓదెల శారద, కుంట పద్మ, ముసుకు ప్రియ, కవిత, రాజమణి, పాకనాటి సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో రైతుల నిరసనకు టీడీపీ మద్దతు

నవతెలంగాణ-సుబేదారి

ఢిల్లీలో రైతుల నిరసనకు టిడిపి మద్దతు పలుకుతుందని టిడిపి వరంగల్ పార్లమెంట్ అధ్యక్షుడు అర్షణపల్లి విద్యాసాగర్ రావు అన్నారు. భారతదేశవ్యాప్తంగా రైతులు చేపట్టిన చలో ఢిల్లీ రైతుల ఉద్యమాన్ని కనీస మద్దతు ధర పంటలకు కల్పించి, చట్టబద్ధత కల్పించాలని, రైతులు చేస్తున్న డిమాండ్ న్యాయబద్ధమైనదని ఆయన అన్నారు. దీనికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించి చట్టంలో పొందుపరచాలని తెలుగుదేశంపార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.

ప్రభుత్వ భూములను రక్షించి హద్దులు ఏర్పాటు చేయాలి : సీపీఎం



నవతెలంగాణ-ఐనవోలు

మండలంలో అక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూములను రక్షించి వాటికి హద్దులు ఏర్పాటు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహశీల్దార్‌కు ప్రేమ్‌కుమార్‌కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా లింగయ్య మాట్లాడుతూ మండలంలోని వెంకటాపురం శివారు సర్వాపురం 324బి, 324 సి, 324ఈ లో పింగిలి జగన్మోహన్‌రెడ్డి అసైన్మెంట్ చేసి ప్రభుత్వానికి ఇచ్చారు. ఈ భూమిలో గతంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భూమిలేని పేదలు సాగుచేసి విత్తనాలు వేయగా ఆనాటి జిల్లా అధికారులు ఈ భూమిని పేదలకు పంచుతామని హామీ ఇచ్చి మోసం చేసారు. ఇదే భూమిలో ఆనాటి జిల్లా కలెక్టర్ వాకాటి కరుణ టెక్స్‌టైల్ పార్కు నిర్మిస్తామని ప్రకటించారు. పార్కు ఇక్కడ శంకుస్థాపన చేయకపోవడంతో ఆభూమిని కొంతమంది ఆక్రమించుకొని అక్రమ పట్టాలు చేయించుకున్నారు.

ఈ విషయంపై జిల్లా కలెక్టర్ హనుమంతుకి ఫిర్యాదు చేసినా ఫలితం లేదని అలాగే నందనం గ్రామంలో శివారు వడ్డెగూడెం ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని సాగుచేస్తున్న రెవెన్యూ అధికారులు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఈ భూమిపై గత తహశీల్దార్‌లకు ఫిర్యాదు చేసి ఆ భూమిపైకి తీసుకెళ్లిన ఆ భూమి అక్రమార్కుల చేతుల్లోనే తప్ప ప్రభుత్వం స్వాధీనం చేసుకోలేదు. ఈ భూములే కాకుండా మండలంలోని అనేక ప్రాంతాలలో ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయి. వీటిని గుర్తించి వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకుని హద్దులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజా సంఘాలను కలిసివచ్చే రాజకీయ పార్టీలను సమీకరించి తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. తహశీల్దార్ స్పందిస్తూ ఇట్టి విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు గుండెకారి మహేందర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు దర్శనాల సంపత్, సిపిఎం నాయకులు గబ్బెట రామకుమార్, ఉప్పలయ్య, బాబురావు, ఆనందం, కుమారస్వామి, నాగరాజు, మల్లయ్య, కొమురయ్య, యాకయ్య, పోచమ్మ సజన, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చైతన్య డ్రీమ్ టు బి విశ్వవిద్యాలయం 12వ స్నాతకోత్సవం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

చైతన్య డ్రీమ్ టు బీ విశ్వవిద్యాలయం 12వ స్నాతకోత్సవం చైతన్య విద్యాసంస్థల చైర్మన్ పురుషోత్తమ రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ స్నాతకోత్సవనికి ముఖ్యఅతిథిలుగా భారత ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ డిపార్ట్మెంట్ మాజీ సెక్రటరీ చంద్రశేఖర్, మాజీ మంత్రి ఈనుగాల పెద్దిరెడ్డి, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కళ్యాణ్ చక్రవర్తి హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా భారత ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ డిపార్ట్మెంట్ మాజీ సెక్రటరీ చంద్రశేఖర్ మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా చైతన్య సంస్థలు ప్రస్తుత చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ అనేక అవార్డులు ప్రశంసలతో నాణ్యమైన విద్యను అందించడంలో స్థిరమైన అద్భుతమైన పురోగతిని సాధించాయని ఆయన ప్రశంసించారు. బలమైన పునాదితో మాత్రమే కాకుండా విశ్లేషణాత్మక పరాక్రమం వినూత్న ఆలోచనలు సానుభూతి లక్షణాలను సజావుగా మిళితం చేసే విలక్షణమైన నాయకుడిగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు.

మాజీ మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ చైతన్య డ్రీమ్ టు బి విశ్వవిద్యాలయం అనేక కార్పొరేట్ సంస్థలతో అవగాహన ఒప్పందం కుదుర్చుకొని ఈ యూనివర్సిటీలో చదువుకుంటున్న విద్యార్థులకు ఉద్యోగాల కల్పనకు తీవ్ర కృషి చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా డిగ్రీలో ర్యాంకులు పొందిన ఆరుగురు విద్యార్థులు, పిజీలో ర్యాంకుల పొందిన ఏడుగురు విద్యార్థులకు అతిథులు బంగారు పతకాలు అందించారు. మొత్తం 756 మంది విద్యార్థులు డిగ్రీపట్టా అందుకొని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఉపకులాపతి ఆచార్య జీ.దామోదర్, వైస్ ప్రెసిడెంట్ విక్రంరెడ్డి, సీఏఓ డాక్టర్ సాత్విక, ఓస్డ్ డాక్టర్ వీరవెంకటయ్య, రిజిస్టర్ ఎం.రవీందర్, డిన్లు, పిఆర్ఓ గాదే రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాను పరిశీలించిన డిప్యూటీ సీఈవో



నవతెలంగాణ-దామెర

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఓటర్ జాబితాను శనివారం డిప్యూటీ సీఈఓ అబ్దుల్ అమీద్, ఆర్డీవో శ్రీనివాస్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జ్యోతి, వరలక్ష్మి దేవి , ఆర్ఐ భాస్కర్‌రెడ్డి, ఆర్ఐ సంపత్‌రావు, ఏఎస్ఓ హైమావతి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మేడారి జాతరను పర్యావరణహిత జాతరగా జరపాలి

- కాలుష్య నియంత్రణ మండలి అధికారి సునీత



నవతెలంగాణ-హనుమకొండ

ఈనెల 21 నుండి జరిగే సమ్మక్క-సారక్క మేడారం మహాజాతరను పర్యావరణహిత జాతరగా జరపాలని కాలుష్య నియంత్రణ మండలి వరంగల్ ఉమ్మడి జిల్లా అధికారిని సునీత పేర్కొన్నారు. శనివారం కాలుష్య నియంత్రణ మండలి అధికారుల సమావేశం ఆమె మాట్లాడుతూ సమ్మక్క సారక్క జాతరలో ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే అనర్థాలను భక్తులకు తెలియజేసేలా వివిధ ప్రచార కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి కార్యదర్శి సూచన మేరకు పలు కార్యక్రమాలు చేపడుతున్నామని తాము చేపట్టబోయే అవగాహన కార్యక్రమాల వివరాలు తెలిపారు. పర్యావరణ అనుకూలమైన మేడారం జాతర ప్రచారం కోసం 6వేలపోస్టర్లు, 3వేల క్లాత్ బ్యానర్ల ప్రదర్శన, మొబైల్ బ్యాంక్ ద్వారా ప్లాస్టిక్‌వాడకాన్ని నిషేధించడానికి స్కూల్ పిల్లలకి, గ్రామాల్లో ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన కార్యక్ర మాలు, శిక్షణ పొందిన 300 మంది యూనిఫామ్ ధరించిన వాలం టీర్లను ప్రచారం చేయడం, మేడారం జాతర ప్రాంతంలో వస్త్ర సంచుల పంపిణీ జాతర జరిగే ఐదురోజులపాటు స్థానిక సంస్కృతిక బృందాల కళాజాత కార్యక్రమాలు, ఆల్ ఇండియా రేడియో ద్వారా రెండు రోజుల ముందు ప్రసారం, పెంపుడు జంతువుల ఆహారం కోసం అన్ని చికెన్ సెంటర్లు మరియు కటిక వాటిక దగ్గర మాంసం వ్యర్థాలు సహా అన్ని వ్యర్థాలను నేరుగా రెండరింగ్ ప్లాంట్లకు చేర్చడం, పవిత్ర స్థలమైన జాతర ప్రాంగణంలో బెల్లం సేకరణ, ఆలయ క్షురకులు ఉపయోగించే ఆరోగ్య శిబిరాలు మరియు వచ్చే వ్యర్థాలను నిబంధనల ప్రకారం శాస్త్రీయంగా నిర్వీర్యం చేసే పరిశ్రమ పంపించే విధంగా ఏర్పాటు చేశామని జంపన్న వాగులో నీటి నాణ్యత పర్యవేక్షణ అంతేకాకుండా సింగిల్ సింగిల్ యూస్ ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణకు సంబంధించి జిల్లా అధికారులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు.

మేడారంకు వచ్చే భక్తులు కూడా ప్లాస్టిక్ వస్తువులను తీసుకురావద్దని భవిష్యత్తులో మేడారంలో పర్యావరణ సమతుల్యత దెబ్బ తినే అవకాశం ఉందని భక్తులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

జాతరకు అందంగా ముస్తాబవుతున్న అగ్రంపహాడ్

- ముమ్మరంగా సాగుతున్న జాతర పనులు
- రూ.65.9 లక్షల నిధులు మంజూరు
- జాతర ఏర్పాట్లలో అధికారులు నిమగ్నం
- నూతనంగా కమాండ్ కంట్రోల్ రూమ్
- 25 లక్షల భక్తులు వస్తారని అంచనా



నవతెలంగాణ-ఆత్మకూరు

అడవి తల్లుల జన్మస్థలమైన అగ్రంపాడు సమ్మక్క-సారలమ్మ జాతరకు సర్వంసిద్ధమవుతోంది. భక్తులకు సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఆసియాలోనే అతిపెద్ద మేడారం మహా జాతర తరహాలోనే మినీమేడారంగా పేరుగాంచిన అగ్రంపహాడ్ సమ్మక-సారలమ్మ జాతర ఈనెల 21 నుంచి 24 తేదీ వరకు జాతర జరగనుంది.

రూ. 65.9 లక్షల నిధులు ....

దేవాదాయశాఖ మంత్రి కొండ సురేఖ, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిల చొరవతో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో అగ్రంపాడు సమ్మక్క-సారలమ్మ జాతరకు భక్తుల మౌలిక వసతుల కల్పనకై రూ. 59.65లక్షలు మంజూరు చేశారు. ఆ నిధులతో పంచాయతీ రాజ్ గ్రామీణ గ్రామీణ నీటి సరఫరా విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో పనులు చేపట్టారు ఇప్పటికే రోడ్లు, బోర్లు, చేతి పంపులు మరమ్మతులు చేశారు .స్నాన ఘట్టాలు, మరుగు దొడ్లు, నిర్మించారు. జాతర మార్గాల్లో జంగిల్ కటింగ్ చేశారు. లైటింగ్ పనులు పూర్తి కావచ్చాయి. జాతర ప్రాంగణంలో అధికారులు 50 హుండీ లను ఏర్పాటు చేశారు. ఈ సంవత్సరం ప్రత్యేకంగా పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు సిద్ధం అవుతోంది.

25 లక్షల మంది భక్తుల అంచనా

ఈ సంవత్సరం అగ్రంపాడు మీని మేడారం జాతరకు సుమారు 25 లక్షల మంది భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. అగ్రంపహడ్ కు వరంగల్ నుంచి 40 ఆర్టీసీ ప్రత్యేక బస్సుల సౌకర్యం కల్పిస్తున్నారు. 100 మంది సిబ్బందితో 4 మెడికల్ క్యాంపులు సిద్ధంగా ఉంటారని అధికారులు వివరించారు.

అంగరంగ వైభవంగా నిర్వహిస్తాం : శీలం రమేష్ యాదవ్, జాతర చైర్మన్



గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి నోచుకోని అగ్రంపహడ్ సమ్మక్క సారలమ్మ జాతరను ఈ ఏడాది ఘనంగా నిర్వహించేందు కు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిల ప్రత్యేక చొరవతీసుకుని ప్రభుత్వం నిధులు కేటాయించేలా కృషి చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. అధికారుల, నాయకుల సమన్వయంతో జాతరను ఘ నంగా నిర్వహిస్తామని తెలిపారు.

సమ్మక్క సారలమ్మలు కొలిచిన వారికి కొంగుబంగారం : గోనాల వెంకన్న పూజారి



మహిమ గల తల్లులు అగ్రంపహడ్ సమ్మక్క సారలమ్మలను కొలిచిన వారికి కొంగు బంగారం అవుతుంది. ఈనెల 21 నుంచి 24 వరకు తరతరాలుగా వస్తున్న ఆచారాలతో జాతర అంగరంగ వైభవంగా నిర్వహిస్తాం. పూజారులంతా నియమనిష్టమాలతో జాతర కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తాం.

భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం : జీ.శేషగిరి, కార్యనిర్వహణాధికారి



జాతరకు వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ సంవత్సరం జాతరకు సుమారు 25 లక్షల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నాం. ఈ సంవత్సరం ప్రత్యేకంగా రూ.500 తో వీఐపీ దర్శనానికి ప్రత్యేక టోకెన్లు ఇస్తామని తెలిపారు. జాతర విజయవంతానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఈఓ జి.శేషగిరి కోరారు.

పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్యకు సన్మానం

నవతెలంగాణ-జనగామ



అరుదైన చిందు యక్షగానాని అలుపెరగకుండా ఉపిరిపోస్తున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్యను శనివారం జిల్లా కేంద్రంలో స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘన సత్కారం చేసి జ్ఞాపికను, బహుమతులను, పారితోషకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గడ్డం సమ్మయ్య మాట్లాడుతూ స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక, ప్రోత్సాహక సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్. వై.సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్, ఓ.పావని, సేవ సభ్యులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు పని చేస్తున్న లిఫ్ట్

- 'నవతెలంగాణ' వార్తకు స్పందన

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

దాదాపు మూడు నెలలకు పైగా నిరుపయోగంగా ఉన్న కలెక్టరేట్‌లోని లిఫ్ట్‌కు మరమ్మత్తులు చేయించారు. ప్రధానమైన లిఫ్టు పనిచేయకుండా ఉండడంతో వివిధ పనుల నిమిత్తం కలెక్టరేట్‌కు వస్తున్న జిల్లా ప్రజలు పడుతున్న ఇబ్బందులపై **'నవతెలంగాణ'** దినపత్రిక ప్రత్యేక కథనాలను ప్రచురించింది. ఈ కథనాలకు స్పందించిన జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ప్రత్యేకంగా చొరవ తీసుకొని లెఫ్ట్ మరమ్మత్తు పనులు చేయించారు. శనివారం నుండి లిఫ్టు పనిచేస్తుండడంతో కలెక్టరేట్ వస్తున్న ప్రజలతోపాటు అక్కడ పని చేసే అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.



సీఐటీయూలో చేరిన అంగన్వాడీలు

నవతెలంగాణ-మహబూబాబాద్



కురివి మండలం కాంపెల్లి సర్కిల్ నుండి శనివారం అంగన్వాడీ టీచర్లు, ఆయాలు బీఆర్‌టీయూ నుండి 45 మంది సీఐటీయూలో అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకురాలు గుగులోత్ సరోజ, సీఐటీయూ కురివి మండల కార్యదర్శి పోతుగంటి మల్లయ్య ఆధ్వర్యంలో చేరారు. ఈ సందర్భంగా పోతుగంటి మల్లయ్య మాట్లాడారు. గత ప్రభుత్వం ఏ ఒక్క సమస్య కూడా అంగన్వాడి ఉద్యోగులకు పరిష్కారం చేయలేదన్నారు. కేంద్రంలో కూడా బిజెపి ప్రభుత్వం సమస్యలు పరిష్కారం చేయలేదని విమర్శించారు. రానున్న రోజుల్లో హక్కుల కోసం అందరూ ఐక్యంగా ఉండి పోరాటం చేయటానికి సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు.పెరుగుతున్న ధరలను గుణంగా కనీసవేతనం నెలకి 26 వేల రూపాయలు, ఉద్యోగ భద్రత, పర్మినెంట్, రిటర్మెంట్ బెనిఫిట్, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గ్రాట్యూటీచెల్లించాలని, ఐసిడిఎస్ బడ్జెట్ పెంచాలని తదితర సమస్యల పరిష్కారానికి ఉద్యమానికి సిద్ధం కావాలని మల్లయ్య కోరారు. సీఐటీయూలో చేరిన వారిలో వనజ, సుమతి, లలిత, సుభద్ర, మంగమ్మ, జ్యోతి, కవిత, తార ఉన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు ఘనంగా వీడ్కోలు

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా రెండున్నర సంవత్సరాలు విజయవంతంగా బాధ్యతలు నిర్వహించి బదిలీపై సిద్ధిపేట వెళ్లిన మున్సిపల్ కమిషనర్ కట్టంగూరు ప్రసన్న రాణిని ఘనంగా సన్మానించారు.శనివారం మహబూబాబాద్ మున్సిపాలిటీలో ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పాల్వాయి రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూమహబూబాబాద్ మున్సిపాలిటీ ఏర్పడిన అనంతరం రెండున్నర సంవత్సరాలు పనిచేసిన అధికారులు ఎవరూ లేరని, అన్ని వర్గాల ప్రజలను రాజకీయ పార్టీలను సమన్యాయంతో వ్యవహరించి మానుకోట పట్టణ అభివృద్ధిలో తనదైన ముద్ర వేశారని అన్నారు. విధి నిర్వహణలోని నిక్కచ్చితంగా వ్యవహరించారన్నారు. మున్సిపాలిటీకి రాష్ట్ర స్థాయిలో అవార్డు రావడంలో ఆమె చేసిన కృషి మరువలేనిదన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు ప్రసన్నారని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నూతన కమిషనర్ నోముల రవీందర్ యాదవ్, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, జెడ్పీ సీఈఓ రమాదేవి, ఫ్లోర్ లీడర్లు చిట్యాల జనార్ధన్, అజయ్ సారధి, కౌన్సిలర్లు గద్దె నీరజ రవి, పోతురాజు రాజు, యాళ్ల పుష్పలత, బి.నీరజ, కర్పూరపు పద్మ, కో అప్షన్ సభ్యులు దార ఉషరాణి, మేనేజర్ శ్రీధర్, టీపీవో నవీన్, ఏఈ సురేష్, మెప్మా డీఎంసీ విజయ, సానిటరీ ఇన్స్పెక్టర్లు శ్రీహరి, రాజేష్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్పీలు, పాల్గొన్నారు.

మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలు

నవతెలంగాణ-బయ్యారం



మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం మండల స్థాయి 8, 9 విద్యార్థులకు ఆన్లైన్ మోడ్ సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఇన్చార్జి హెచ్ఎం వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా ప్రధాన కార్యదర్శి మోత్కూరి వెంకటేశ్వర్లు, మహిళా ఉపాధ్యక్షురాలు యద్దనపూడి గాయత్రి హాజరై మాట్లాడారు. ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా నిర్వహిస్తున్న భౌతిక, జీవశాస్త్ర ఉపాధ్యాయుల సమిష్టి కృషిలో భాగంగా, సులభతర సైన్సు బోధన, నిత్య జీవితంలో సైన్స్ ఉపయోగాలు, దేశాభివృద్ధిలో సైన్స్ అవసరం విద్యార్థులకు అందేలా, తెలుసుకునేలా ఉండాలని, సైన్స్ ఉపాధ్యాయుల భావనతో మండల స్థాయిలో పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ పోటీల్లో ప్రథమ స్థానంలో సిహెచ్. దివ్య, ద్వితీయ స్థానంలో కే.సంగీత జిల్లా స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ధనమ్మ, కవితారాణి, ప్రకాష్ రెడ్డి, రవీందర్ నాయక్, సుధాకర్, లావణ్య, లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతిని జయప్రదం చేయండి

నవతెలంగాణ-జనగామ

ఈ నెల 20న జిల్లా కేంద్రంలోని ఎస్ఎంఆర్ గార్డెన్‌లో నిర్వహించే జనగామ నియోజకవర్గ స్థాయి లంబాడి గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి, మహాభోగ్ బండారో కార్యక్రమం జయప్రదం చేయాలని జయంతి నిర్వహణ జిల్లా అధికారి వ్యవసాయ శాఖ జిల్లా అధికారి వినోద్ కుమార్ అన్నారు. శనివారం జనగామ నియోజకవర్గంలోని జనగామ, నర్మెట్ట, తరిగొప్పుల, దుల్మెట్ట మండలాల పరిధిలోని లంబాడి గిరిజన నాయకులతో జయంతి నిర్వహణ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నిర్వహణాధికారి వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లా కలెక్టర్ ఆదేశాలను నిర్వహించే జయంతి ఉత్సవాల్లో గిరిజన కుటుంబ బంధువులందరూ అధిక సంఖ్యలో పాల్గొని గిరిజనుల ఔన్నత్యాన్ని చాటాలన్నారు. నియోజకవర్గ పరిధిలోని మండలాలలో ఉన్నటువంటి గిరిజన ప్రజాప్రతినిధులు ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, సర్పంచులు మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు.ఈ సమావేశంలో సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు మూడు లక్ష్మణ్ నాయక్, అధ్యక్షులు వాకులోతు అనిత, నాయకులు ధర్మభిక్షం, బానోతు రవి, భూక్య చందు నాయక్, మాజీ ఎంపీటీసీ ధరావత్ బిక్షపతి నాయక్, ధరావత్ శంకర్ నాయక్, ధరావత రమేష్ నాయక్, ధరావత్ రాజు నాయక్, బానోత్ సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-జఫర్‌గఢ్

మండలంలోని తమ్మడపల్లి ఐ గ్రామానికి చెందిన ఆర్ఎంపి డాక్టర్ రషీద్ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందారు. గ్రామ ప్రజలు ఆర్థిక సహాయం 85 వేలు వసూలు చేసి వారి కుటుంబసభ్యులకు అందజేశారు. అందులో గ్రామ సర్పంచ్ అనిత సుధాకర్ బాబూ 10000, ఎంపీపీ కడప సుదర్శన్ 5000, ఇలాపాక రమేశ్ 5000, ఉపసర్పంచ్ రవికుమార్ రెడ్డి 3000, గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు కలిపి మొత్తం ఒక లక్ష రూపాయలు మృతుని కుటుంబానికి అందజేయడం జరిగింది. ఎంపీపీ మాట్లాడుతూ ఆర్ఎంపి ప్రజలకు అందుబాటులో ఉంటూ అందరికీ మెరుగైన వైద్యం అందిస్తూ ప్రజాసేవలో మంచి పేరు సంపాదించుకున్నారు.

మా ప్లాట్ల స్థలం మాకు చూపించాలి

- 8 వ రోజుకు చేరిన దీక్షలు

నవతెలంగాణ-జనగామ



అల్లాడి ఈశ్వరరావు, మోహన్ రావుల వద్ద పేద ప్రజలు కొనుగోలు చేసిన ప్లాట్లకు స్థలం చూపించాలని ప్లాట్లు కొనుగోలు చేసిన పేద ప్రజలు డిమాండ్ చేశారు. ప్లాట్లు అమ్మి మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్న అల్లాడి వారి మోసానికి నిరసనగా సిపిఎం ఆధ్వర్యంలో ప్లాట్లు కొనుగోలు చేసిన పేద ప్రజలు జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమురయ్య నగర్‌లో చేపట్టిన దీక్షలు 8వ రోజుకు చేరాయి.ఈ సందర్భంగా ప్లాట్ల కొనుగోలుదారుల సంఘం అధ్యక్షుడు గొరిగ మధు మాట్లాడుతూ పట్టణంలో సర్వేనెంబర్ 400,401 అల్లాడి మోహన్ రావు అల్లాడి ఈశ్వరరావుల వద్ద 23 సంవత్సరాలు క్రితం ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి ప్లాట్ల జాగా చూపించకుండా తప్పించుకుంటున్నాడన్నారు. ఎవరితో సంబంధం లేకుండా అల్లాడి వారు తమకు ప్లాట్ల స్థలాలను చూపించాలని డిమాండ్ చేశారు. లేకుంటే తమ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్లాటు కొనుగోలుదారుల సంఘం నాయకులు సానిక బిక్షపతి, నందరాజు, మద్దూరు చంద్రయ్య, కుండే శీను, కవిత, లచ్చమ్మ, సిద్ధి రాములు, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలు అధిరోహించాలి : ఎస్ఐ ఝాన్సీ

నవతెలంగాణ-చిన్నగూడూరు



పాఠశాల విద్యా నుంచే విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎస్సై ఝాన్సీ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పట్ల మధు ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ పరీక్షలు నిర్వహించారు. పోటీ పరీక్షలను ప్రతి ఒక్క విద్యార్థి తప్పక సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మధు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సంఘం ఎస్ఎఫ్ఐ అని అన్నారు. ఇప్పటినుండే పోటి పరీక్షలను అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ లలిత, కల్లుగీత కార్మిక సంఘం నాయకులు గునిగంటి మోహన్, నాయకులు సోనీ, మహేష్, వినయ్, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ మతోన్మాద విధానాలను తిప్పికొట్టాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

నవతెలంగాణ-మరిపెడ



బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ మతతత్వ విధానాలను అమలు చేస్తుందని ఆవిధానాలను వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో తిప్పి కొట్టి మోడీ ప్రభుత్వాన్ని గద్దెదించాలని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. శనివారం మరిపెడ మండల కేంద్రంలోని సీపీఎం మండల జనరల్ బాడీ సమావేశం నందిపాటి వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం మీద దేశ వ్యాప్తంగా రోజు రోజుకు వ్యతిరేకత పెరుగుతుందన్నారు. దీనికి నిదర్శనమే నిన్న నిర్వహించిన గ్రామీణ భారత్ బంద్, ఈ సమ్మె అని అన్నారు. 10ఏళ్ళ కాలంలో వేల కోట్లు డబ్బును సబ్సిడీ రూపంలో కార్పొరేట్ శక్తులకు లాభం చేకూర్చారని వారన్నారు. మొన్న పార్లమెంట్ సమావేశంలో నిర్మల సీతారాం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రామ మందిర నిర్మాణానికి కూడా వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసారని, కార్మికుల సంక్షేమం కోసం రైతు కూలీల అభివృద్ధి కోసం ఉండాల్సిన పద్ధతిలో బడ్జెట్ ఉండకుండా గతంలో ఉన్న దానికంటే తగ్గించడం కార్మికులను అప్పుల ఊబిలోకి నెట్టి వేయడం అన్నారు. కార్మికులకు పనికి తగ్గ వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు సూచనలను సైతం లెక్కచేయకుండా కేంద్ర ప్రభుత్వం వారిబాధలను గాలికి వదిలేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)మండల కార్యదర్శి దుండి వీరన్న, నాయకులు బానాల రాజన్న, నంధిపాటి వెంకన్న, కాందల రమేశ్, ఆల్లి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాటికొండ రాజయ్యకు లైన్ క్లియరైనట్లే..!

- ముహూర్తం ఖరారైందంటున్న వర్గీయులు
- ఎంపీ టిక్కెట్టు హామీ ఇచ్చారా...?

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



పెద్దయెత్తున తన అనుచరులతో అధికార కాంగ్రెస్‌లో చేరేందుకు మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య రంగం సిద్ధం చేసుకుంటున్నట్లుగా తెలుస్తోంది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే టిక్కెట్టు కడియం శ్రీహరికి ఇచ్చారు. తాటికొండ రాజయ్యని రైతు బంధు సమితి అధ్యక్షుడుగా పల్లా స్థానాన్ని ఇచ్చి, జనగాం ఎమ్మెల్యే అభ్యర్థిగా పల్లా రాజేశ్వర్ రెడ్డికి టిక్కెట్టు ఇచ్చి, గెలుపు బాధ్యతలు తాటికొండకు ఇచ్చారు. కాగా తను నాయకత్వం వహించిన స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గం, ఇటు అప్పగించిన జనగామ నియోజకవర్గం మాత్రమే తనశ్రమ, గుర్తింపు ఫలితం వల్లనే వరంగల్ ఉమ్మడి జిల్లాలోనే ఈ రెండు నియోజక వర్గాలు బీఆర్ఎస్ గెలిచిందని, అయినప్పటికీ పార్టీలో తనకు తగు ప్రాధాన్యత లభించడంలేదనే అసంతృప్తితో ఫిబ్రవరి 3న బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్‌లో చేరేందుకు రంగం సిద్ధమై బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారని, ఈనెల 10న కాంగ్రెస్‌లో చేరుతారనే ఊహగానాలు వెల్లువెత్తాయి. నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర వర్గీయులు రాజయ్య పార్టీలో చేరడాన్ని తీవ్రంగా వ్యతిరేకించినప్పటికీ, ప్రస్తుతం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా ఇంచార్జీగా వ్యవహిస్తున్నారు. కాగా శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డిని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో కలిశారు. వంద శాతం సరైన హామీ ఇచ్చినారని, పార్టీలో చేరుతున్నట్లుగా చెబుతున్నారు.

ఎంపీ అభ్యర్థిగా రాజయ్యకు అవకాశం దక్కేనా...?

లోకసభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా రాజయ్యను ప్రకటించబోతున్నట్లు సమాచారం. ఏదైతే వరంగల్ లోక్‌సభ ఎంపి టిక్కెట్టు మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య ఆశించారు. తనకు రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా అవకాశం రావడంతో రాజయ్యకు లైన్‌క్లియర్ అయిందని గతంలో మంత్రి పొంగులేటితో కలిసి పనిచేశారని, అందుకనే భారీ ఏర్పాట్లతో సొంతగూటికి చేరుతున్నారని, తాటికొండ వర్గీయుల్లో నియోజకవర్గకేంద్రంలో చర్చనీయాంశంగా మారింది. త్వరలోనే కాంగ్రెస్‌లోకి చేరేందుకు సిద్ధంగా ఉండాలని, సభావేదిక తెలుపుతామని సీఎం సూచించినట్లు సమాచారం.

రాజయ్య నియామకం పట్ల హర్షం

నవతెలంగాణ-దేవరుప్పుల

తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన మాజీ పార్లమెంట్ సభ్యులు సిరిసిల్ల రాజయ్యకు జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు నల్ల శ్రీరాం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్గానికి ప్రత్యేక ధన్యవాదాలని, ఎస్సీ సామాజిక వర్గానికి చెందినటువంటి సిరిసిల్ల రాజయ్యకు ఇంతటి గొప్పఅవకాశం కల్పించడం ఆనందదాయకమైన విషయమని,గతబీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ సామాజిక వర్గానికి ముఖ్యమంత్రి పదవి ఇస్తా అని మాట తప్పిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె కూల్చేంతవరకు ఎస్సీ సామాజిక వర్గం కాంగ్రెస్ పార్టీ వెంటే ఉందని,వారి సేవలను గుర్తించి సిరిసిల్ల రాజయ్యకు ఇంతటి గొప్ప అవకాశం కల్పించినందుకు హర్షం వ్యక్తం చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

నవతెలంగాణ-పెద్దవంగర

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన శనివారం తెల్లవారుజామున మండల కేంద్రంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర గ్రామానికి చెందిన నిమ్మల పురుషోత్తం చిన్నవంగరలో జరిగిన ఓ ఫంక్షన్‌కు హాజరై స్వగ్రామానికి వెళుతుండగా తాను ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం అదుపు తప్పి ప్రమాదానికి గురయ్యాడు. తలకు తీవ్ర గాయాలు కావడంతో హన్మకొండలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.



అంతర్గత మార్కుల పరిశీలన

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని శ్రీ వివేకవర్ధిని హై స్కూల్, పెనుగొండ, ఉప్పరపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఇంటర్నల్ మార్కుల పరిశీలన చేసినట్లు పీజీ హెచ్ఎం బండారు నరేందర్ తెలిపారు. 10వ తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల పరిశీలనలో భాగంగా ఆయా పాఠశాలలను సందర్శించి విద్యార్థులు తయారు చేసిన రికార్డులు పరిశీలించి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీమ్ సభ్యులు ఎ.మధు, కే.శ్రీహరి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జీఎంపీఎస్ డైరీ ఆవిష్కరణ

జీఎంపీఎస్ నూతన సంవత్సర డైరీని కేసముద్రం మండల అధ్యక్షులు కన్నెబోయిన రామకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక కేసముద్రం ఎస్ఐ వంశీధర్ ఆవిష్కరించారు. అనంతరం గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు రామకృష్ణ యాదవ్, మహేష్ మాట్లాడుతూ గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రభుత్వం కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తరాల వీరేష్, కొల్లూరి మధుకర్, ఏసల్ల సత్యనారాయణ, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.





అంకితభావంతో పనిచేయాలి

- ఎంపీడీవోకు ఘనంగా సన్మానం

నవతెలంగాణ-జఫర్‌గడ్

ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బదిలీ సహజమే నని బదిలీపై ఎక్కడికి వెళ్ళినా అంకితభావంతో పట్టుదలతో పనిచేసి అక్కడి ప్రజలు ప్రజాప్రతినిధులు అధికారుల మన్ననలు పొందాలని ఎంపీపీ రడపాక సుదర్శన్, జెడ్పీటీసీ ఇల్లందుల బేబీ శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బదిలీపై ఖమ్మం జిల్లాకు వెళ్లిన ఎంపీడీవో శ్రీధర్ స్వామికి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏ పథకాలు అమలు చేయాలన్న ముందుండి పూర్తి చేయడంతో ఎంపీడీవో కృషి మరువలేను అన్నారు. అనంతరం ఎంపీడీవోలు ఫీల్డ్ అసిస్టెంట్లు, కార్యదర్శులు, మాజీ సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు, ఇంచార్జ్ ఎంపీడీవో సుమన్, వైస్ ఎంపీపీ కనకయ్య, ఎంపీటీసీ సభ్యులు యారా నీలమ్మ సోమిరెడ్డి, మాజీ తాజా సర్పంచులు తాటికాయల అశోక్, మంద మల్లయ్య, పొన్నాల జ్యోతి నాగరాజు, మేడిపల్లి రాజేశ్వరి శ్రీనివాస్, ఏపిఎం సురేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ మారపల్లి ప్రభాకర్, రవి తదితరులు పాల్గొన్నారు.



సైన్స్ టాలెంట్ టెస్టులో ప్రతిభ కనబరిచిన రక్షిత

నవతెలంగాణ-గూడూరు

రాష్ట్ర విద్య పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో ఫోరమ్ ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ అసోసియేషన్, టీచర్స్ ఫర్ బయాలజికల్ సైన్స్ ఫెడరేషన్ ఆదేశాల మేరకు జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో జడ్పీఎస్ బాలుర పాఠశాలలో మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సెన్స్ టాలెంట్ టెస్టులో మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల విద్యార్థిని జి.రక్షిత మొదటి స్థానం సాధించారు. డి.దేవేందర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం పొందారు. వీరు ఇరువురు జిల్లాకు ఎంపికయ్యారు. గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీర బిక్షపతి అభినందించి బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పి.హరి శంకర్, సునీత, శ్రీధర్, సదాశివ, శ్రీనివాస్, ఎంప్టీ మహబూబ్ అలీ, యాకలక్ష్మి, సులోచన, సంధ్యారాణి, నిర్మల పాల్గొన్నారు



మేడారం జాతరకు మార్కెట్ సెలవులు ఇవ్వాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలం వ్యవసాయ మార్కెట్ ప్రత్యేక హోదా కార్యదర్శి అమర లింగేశ్వరరావుకు ఏఐసిటియు కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కంచ వెంకన్న ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కంచ వెంకన్న మాట్లాడుతూ జాతీయస్థాయిలో అత్యంత పెద్ద జాతరైనటువంటి మేడారం జాతర అట్టి జాతరకు కార్మికులు ఇతర ప్రజానీకం కూడా పోయి రావడం జరుగుతుందని, వ్యవసాయ మార్కెట్‌కు ఈనెల 21 నుండి 23 సెలవు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు జాటోత్ బిచ్చానాయక్, దుగ్గిరాల వెంకన్న, బానోతు శ్రీను, బానోతు పంతులు నాయక్, లాకావత్ శ్రీను, అందే భాస్కర్, మార్కెట్ అధికారులు గ్రేడ్-3 రాజేంద్రప్రసాద్, గ్రేడరు రాజా పాల్గొన్నారు.

ఐడీఓసీలో కార్యాలయాలను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్



సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలోని కార్యాలయాలను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ శనివారం ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ముందుగా జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయాన్ని సందర్శించి పరిశీలించారు. అనంతరం వైద్యశాఖ, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, బీసీ వెల్ఫేర్, మైనారిటీ సంక్షేమం, వ్యవసాయ శాఖ, మత్స్య శాఖ, భూగర్భజలశాఖ, జి.సెక్షన్, కమర్షియల్ టాక్స్ కార్యాలయం, పే అండ్ అకౌంట్స్, ఉపాధి కల్పన శాఖ, పశుసంవర్ధక శాఖ, మైన్స్, లీగల్ అండ్ మెట్రాలజీ, రికార్డ్ రూమ్, కలెక్టర్ పరిపాలన విభాగం సందర్శించి హాజరు రిజిస్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయాలలో పరిశుభ్రత మరుగుదొడ్ల నిర్వహణ, ఐడిఓసి పరిసరాల పరిశుభ్రతను స్వయంగా పరిశీలించారు.

కలెక్టర్‌ను కలిసిన నూతన కమిషనర్

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు మున్సిపల్ నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన శాంతి కుమార్ శనివారం మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్‌ను కలిశారు. చొప్పదండి మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న శాంతి కుమార్ తొరూరు మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ కాగా ఇక్కడ పనిచేస్తున్న సరస్వతి జోగులాంబ జిల్లా ఆలంపూర్ మున్సిపల్ కమిషనర్‌గా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా శాంతి కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, కౌన్సిలర్లు, ప్రజలు, అధికారులు సహకరించాలని కోరారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించండి : రవి

నవతెలంగాణ-తొర్రూరు



దీర్ఘకాలంగా అపరిచితంగా ఉన్న మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నూతన కమిషనర్‌గాబాధ్యతలు చేపట్టిన శాంతి కుమార్‌ను యూనియన్ నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలు అనేకం పరిష్కారం కాకుండా ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని కోరారు. 2018 నుండి పీఎఫ్, ఈఎస్ఐ అమలవుతున్న ఇంకా అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. 2021 నుండి పెరిగిన వేతనాల బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. గతంలో ఉన్న కమిషనర్లు కార్మికులకు ఇచ్చిన హామీలు పూర్తిగా అమలు చేయకపోవడం వల్ల వారు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వాటి పరిష్కారానికి దృష్టిపెడతానని కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు ప్రసాద్, నరసింహ, అరపల్లి, వెంకన్న,శేఖర్, బిక్షపతి, రామస్వామి, సాయిలు, నవీన్, వెంకన్న, సురేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అశోక్ కుమార్ సేవలు మరువలేనివి

- ఎంపీపీ నాగిరెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తి మండలానికి విశిష్ట సేవలు అందించిన ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్ సేవలు మరువలేని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో కలిసి బదిలీపై ఖమ్మం జిల్లాకు వెళ్లిన ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఎంపీపీ నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన పల్లె ప్రగతి పనులను పటిష్టంగా అమలు చేసిన అశోక్ కుమార్‌కు దక్కిందని, పాలకుర్తి తరహాలో ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలో సేవలందించి మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు.

క్రమశిక్షణతోనే సత్ఫలితాలు

- నోడల్ అధికారి మహ్మద్ పర్వాజ్

నవతెలంగాణ-జఫర్‌గడ్



ప్రతివిద్యార్థి ఎంతోక్రమశిక్షణ, సమయపాలనతోఈ నెల రోజులనుసద్వినియోగం చేసుకుంటేనే సత్ఫలితాలు సాధించగలుగుతారని జఫర్‌గఢ్ మండల నోడల్ అధికారి మహ్మద్ పర్వాజ్ అన్నారు. శనివారం పదోతరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల పరిశీలన కమిటీ మండలంలోని కూనూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించిన సందర్భంగా జరిగిన సమావేశంలో పర్వాజ్ మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థుల అత్యుత్తమ ఫలితాలను సాధించగలరనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఇంటర్నల్ మార్కుల పరిశీలన టీం లీడర్ మంగు జయప్రకాశ్ మాట్లాడుతూ మండలంలోని పది పాఠశాలలను శుక్రవారం, శనివారం సందర్శించడం జరిగిందని అన్ని పాఠశాలల్లో విద్యార్థుల ఫార్మేటివ్ అసెస్మెంట్ మార్కులు ఆశాజనకంగా ఉన్నాయన్నారు. వార్షిక పరీక్షలలో కూడా విద్యార్థిని విద్యార్థులు ఎంతో శ్రద్ధగా, జాగ్రత్తగా జవాబులను రాసి ఉత్తమ ఫలితాలను సాధించాలని కోరారు. మండలంలోని పది పాఠశాలలను తన టీం సభ్యులైన పెనుమాటి వెంకటేశ్వర్లు, కాసర్ల రమేష్ బాబులతో కలిసి మంగు జయప్రకాశ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పలు పాఠశాలల్లో మాట్లాడుతూ పాఠశాలల్లో ఫార్మేటివ్ అసెస్మెంట్ రికార్డులను పరిశీలించి మూడు రకాల ప్రొఫార్మాలలో మార్కులు నమోదైనవా..? లేదా..? అనే విషయాన్ని, రికార్డులను పరిశీలించారు. రెండు రోజుల పరిశీలనలో హిమ్మత్‌నగర్ తమ్మడపల్లి(జీ), జఫర్‌గఢ్, తిడుగు, కూనూర్, ఉప్పుగల్, తిమ్మంపేట ఉన్నత పాఠశాలలను, సాంఘిక సంక్షేమ వెలుగు పాఠశాలను, మోడల్ స్కూలును, కస్తూర్బా విద్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

నర్సరీలో మొక్కలను సంరక్షించాలి

- ఎంపీడీవో వేణుమాధవ్

నవతెలంగాణ-పెద్దవంగర

నర్సరీలో మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో వేణుమాధవ్ అన్నారు. శనివారం మండలంలోని చిన్నవంగర, బావోజీ తండా లోని నర్సరీలను ఆయన సందర్శించారు. మొక్కలను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ నర్సరీల ఏర్పాటు, మొక్కల పెరుగుదలకు వాడే నాణ్యమైన మట్టి రకాలు, విత్తనాలు, మొక్కల సంరక్షణ తదితర అంశాలపై దృష్టి సారించాలన్నారు. నర్సరీలోని ప్రతి మొక్కను కాపాడాలన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.



విద్యార్థులకు ఫిజికల్ సైన్స్ పాఠాలు చెప్పిన కలెక్టర్

నవతెలంగాణ-గణపురం



విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకోవాలని జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా అన్నారు. శనివారం మండలంలోని చెల్పూర్ జెడ్పిహెచ్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఫిజికల్ సైన్స్ పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఒక లక్ష్యంతో ముందుకు వెళ్తే తప్పకుండా ఉన్నత శిఖరాలకు ఎదుగుతారన్నారు. ప్రతి విద్యార్థికి పదవ తరగతి బేసిక్ అని ఇప్పటి నుండే ఎవరెవరు ఏమి చదవాలో ఏ ఉద్యోగం చేయాలో ఒక లక్ష్యం పెట్టుకుని చదివితే తప్పకుండా సాధిస్తారు అన్నారు అనంతరం విద్యార్థులకు ఫిజికల్ సైన్స్ పాఠాలు చెప్పారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో పాతిన రాళ్లను తొలగించిన రెవెన్యూ అధికారులు

నవతెలంగాణ వార్తకు స్పందన

నవతెలంగాణ-గణపురం



'ప్రభుత్వ భూమిలో రియల్ దందా' అనే వార్త నవ తెలంగాణ పత్రికలో రాగా రెవెన్యూ అధికారులు స్పందించారు శనివారం ఆర్ఐ రహీంపాషా ఆధ్వర్యంలో డోజర్ వాహనంతో పాతిన రాళ్లను తీసేశారు ప్రభుత్వ భూమిని అమ్మిన కొన్న చట్ట పరంగా చర్యలు తీసుకుంటామన్నారు తహసిల్దార్ మురళీధర్ రావు ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బంది 204 సర్వే నంబర్ ప్రభుత్వ భూమి వద్దకు చేరుకొని రాళ్లను తీపించినట్లు వారు తెలిపారు గాంధీనగర్ గ్రామం లో భూమి మొత్తం ప్రభుత్వ భూమి అని ఇందులో కొన్న అమ్మిన చట్టరీత్య నేరం అన్నారు ఎవరైనా కొనుగోలు చేస్తే నష్టపోతారన్నారు.



రైతు ఋణమాఫీ అయిన వారికి మళ్లీ ఇవ్వాలి

జిల్లా అడిషనల్ కలెక్టర్ కె.వెంకటేశ్వర్లు

2024-2025 జిల్లా వార్షిక బడ్జెట్ ఆవిష్కరణ

నవతెలంగాణ-భూపాలపల్లి

ఋణ లక్ష్యసాధనకు సమన్వ యం అవసరమని, ప్రాధాన్యత రంగాలకు అధిక ఋణాలు అందించాలని, రైతు ఋమాఫీ అయిన వారికి మళ్ళీ ఋణాలు ఇవ్వాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో బ్యాంకర్ల అధికారులతో జిల్లా అడిషనల్ కలెక్టర్ కోఆర్డినేషన్ కమిటీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ.... లక్ష్య సాధనలో మరింత ప్రగతి సాధించేందుకు బ్యాంకర్లు, అధికారులు సమన్వయంతో ముందుకు పోవాలన్నారు.జిల్లాలో పంట రుణాలు, ఎం.ఎస్.ఎం.ఇ, హౌసింగ్ లోన్, ఎడ్యుకేషన్ లోన్ క్షుణ్ణముగా సమీక్షించారు. ప్రభుత్వ పథకాలు అమలులో లబ్ధిదారులకు ఎలాంటి జాప్యం లేకుండా రుణాలు అందించాలని అన్నారు. ఆ రికవరీ శాతాన్ని పెంచేందుకు అధికారులు గ్రామ స్థాయిలో లబ్దిదారులకు అవగాహనా పరిచే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. విద్యారుణాలు కూడా అదే అధిక మొత్తంలో ఇవ్వాలని విద్యాభివద్ధి కషి చేయాలన్నారు రికవరీ శాతం పెంచినపుడే బ్యాంకు లో రుణాలు ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేస్తాయని అధికారులు ఆ దిశగా కషి చేయాలన్నారు. రుణాలు పొందే వారికి కూడా రుణాల వినియోగంలో లబ్ధిదారులకు అధికారులు వెన్నంటి ఉండి సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. వార్షిక రుణ ప్రణాళిక 2024-25 ను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో రైతు రుణమాఫీ పై దీర్ఘంగా చర్చించి అందరికీ తెలిసేలా గ్రామంలో అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్బీఐ ఎల్డీఓ అలీబాబా, నాబార్డ్ ఏజీఎం రవి,ఎల్డీఎం తిరుపతి,మరియు బ్యాంక్ అధికారులు జిల్లా అధికారులు పాల్గొన్నారు..

పేద ఆడపిల్లలకు అండగా జయశంకర్ ఫౌండేషన్

నవతెలంగాణ -మహాముత్తారం



మండల కేంద్రానికి చెందిన నిరుపేద ఆడపిల్ల దుగిని రాజేశ్వరి, మహాదేవ్‌పూర్ మండలం మెట్‌పల్లి గ్రామానికి చెందిన ఏటా కోమలత లకు జయశంకర్ ఫౌండేషన్ అండగా నిలిచింది. చిన్నతనం లోనే అమ్మానాన్నలు చనిపోవడం తో రాజేశ్వరి 5వ తరగతి వరకే చదివి మధ్యలో స్కూల్ మానేసి కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తుంది. అదేవిధంగా మహాదేవపూర్ మండల్ మెట్‌పల్లి గ్రామానికి చెందిన ఏటా కోమలత చిన్నప్పుడే అమ్మానాన్నలు చనిపోవడంతో అమ్మమ్మ దగ్గర ఉంటూ కూలి పని చేసుకుంటుంది. వీరిద్దరి విషయం తెలుసుకున్న జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ స్కూల్ కు తీసుకొని వెళ్లి ఓపెన్ టెన్త్ పరీక్ష ఫీజులు చెల్లించి అండగా నిలిచారు.

లోక్‌అదాలత్‌లో కేసుల పరిష్కారానికి కృషి చేయాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



మార్చి 9న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలో కేసుల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నారాయణ బాబు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కోర్టు ప్రాంగణంలో జరిగిన కోఆర్డినేటర్స్, పోలీసుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ..అనివార్య కారణాల వలన వివిధ కేసులలో చిక్కుకొని సతమతం అవుతున్న వారికోసం నిర్వహించతలపెట్టిన జాతీయ లోక్ అదాలత్ విజయవద్ధానికి కషి చేయాల న్నారు. రాజి మార్గాన్ని ఎన్నుకోవడం ద్వారా విలువైన సమయం వధా కాదని, డబ్బులు కూడా పొదుపు అవుతాయని తెలిపారు. భార్య భర్తల మధ్య వచ్చే తగాదాలను పెద్దవి చేసుకోకూడదని, కోర్టులకు ఎక్కి విడాకులు తీరుకుంటే నష్టమే తప్ప లాభం ఎం ఉండదన్నారు. భారతీయ వివాహ వ్యవస్థకు అందరు లోబడి జీవించాలని కోరారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్ట్ ప్రాంగణాల్లో ప్రీ లిటిగేషన్స్, ఎలెక్ట్రిసిటీ, మోటార్ ఆక్సిడెంట్ కేసులు, ఇన్సూరెన్స్, కంపౌండింగ్ క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, మెయింటనెన్స్ కేసులు, ఫ్యామిలీ డిస్ప్యూట్, బ్యాంకు లోన్ తగాదాలు, రాజి పడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు పరిష్కరించబడతాయని కావున ప్రజలు, న్యాయవాదులు, ఇన్సూరెన్స్ కంపెనీలు, ఆర్టీసీ కార్పొరేషన్, చిట్ ఫండ్ కంపెనీల వారు లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. లోక్ అదాలత్ లో పరిష్కరించబడిన కేసులు అంతిమ తీర్పులుగా ఉంటాయని, ఇలాంటి వాటికి అప్పీల్ కూడా ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి , జూనియర్ సివిల్ జడ్జి ఎస్. రామచంద్ర రావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, జిల్లా అడిషనల్ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ నరేష్ కుమార్ , వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సకాలంలో బిల్లులు సమర్పించండి

నవతెలంగాణ-మహదేవపూర్



మండల కేంద్రంలోనున్న ఉప కోశాధికారి కార్యాలయంలో శని వారం జరిగిన ఒక కార్యక్రమంలో ఎస్‌టీవో కుంభం జీవన్ రెడ్డి మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఉన్న బిల్లులను సకాలంలో కార్యాలయంలో సమర్పిం చాలని ఉద్యోగ ఉపాధ్యాయులందరిని కోరారు. కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ నేత మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో ఉన్న పెండింగ్ బిల్లులన్నీ చెల్లించేలా చర్యలు గైకొనాలని కోరారు. .ఈ కార్యక్రమంలో ఆఫీసు సిబ్బంది అరుణ్, రాజేష్,మరియు శరత్, అశోక్, అనిల్, కుమార్ స్వామి,మల్లేశం తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

ఎల్‌ఓసి అందజేత

నవతెలంగాణ-మల్హర్ రావు



మండలంలోని ఆన్‌సాన్ పల్లి గ్రామానికి చెందిన జాటోతు సమ్మయ్య అనారోగ్యంతో నిమ్స్ లో చికిత్స పొందుతున్నాడు. బాధితుడికి ఆదుకోవాలని మంత్రి శ్రీదర్ బాబుకు కుటుంబ సభ్యులు ఇటీవల విన్నవించారు. ఇందుకు మంత్రి స్పందించి రూ.2.50 లక్షల ఎల్ఓసి మంజూరు చేయించారు. శనివారం మంత్రి సహాయకులు ఎమ్మెల్యే

బాధితులకు అండగా భరోసా కేంద్రం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి



బాధితులకు భరోసా కేంద్రం అండగా ఉంటుందని,బాధిత మహిళలు బాలలు అధైర్య పడకుండా వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంచేందుకు రాష్ట్ర వ్యాప్తంగా భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంలో భరోసా కేంద్రాన్ని ప్రారంభించుకున్నామని ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీసు కార్యాలయం సమీపంలోని సింగరేణి భవనంలో ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాన్ని ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేటి నుంచి బాధిత మహిళలకు, బాలలకు ఈ కేంద్రం అన్ని రకాలుగా సహాయకారిగా ఉంటుందన్నారు. లైంగిక వేధింపులకు గురైన మహిళలకు, బాలలకు ఆసుపత్రులు, పోలీస్ స్టేషన్ల కు దూరంగా ఒక మంచి వాతావరణంలో వైద్యాన్ని, న్యాయ సహాయం, కౌన్సిలింగ్ వివిధ రకాలైన అన్ని సౌకర్యాలు ఒకే గొడుగు కింద అందించడం దీని ముఖ్య ఉద్దేశం అన్నారు. రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉమెన్స్ సేఫ్టీవింగ్ పర్యవేక్షణలో షీ టీమ్స్, భరోసా కేంద్రాలు విజయవంతంగా పనిచేస్తున్నాయన్నారు. మహిళలు బాలలపై నమోదైన కేసుల్లో కేసు నమోదు తర్వాత నుండి విచారణ పూర్తయి, కోర్టులో చార్జి చార్జిషీట్ సమర్పించే వరకు, బాధితులకు అన్ని రకాల సపోర్ట్ ఈ భరోసా కేంద్రం ద్వారా అందించడం జరుగుతుందనీ, ఎస్పి పేర్కొన్నారు. మోసపోయిన బాధితులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిలో మనోధైర్యాన్ని పెంచి, మళ్లీ వంచనకు గురి కాకుండా చూడటం తిరిగి స్వేచ్ఛ జీవితాన్ని కల్పించడంలో ఇవి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఫోక్సో, రేప్, క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ కు సంబంధించి కేసులలో బాధితులకు సత్వర న్యాయం చేయడం కోసం అయా కేసులను భరోసా సెంటర్ కి బదిలీ చేయడం ద్వారా, మెడికల్ ఎగ్జామినేషన్ బాధితుల వాంగ్మూలం నమోదు, బాధితురాలికి మానసిక దఢత్వానికి కౌన్సిలింగ్ ఇప్పించడం, బాధితురాలు స్టేట్మెంట్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నమోదు చేయడం, బాధితురాలికి పునరావాసం ఇవ్వడం వంటి పనులు జరుగుతున్నాయని అన్నారు. బాధితులు నిర్భయంగా ఉండవచ్చని సూచించారు. భరోసా కేంద్రాల ద్వారా బాధితుల వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ ఏ. నరేష్ కుమార్, భూపాలపల్లి, కాటారం, వర్టికల్ డిఎస్పీలు ఏ. సంపత్ రావు, జి. రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, భరోసా సెంటర్ ఇన్చార్జి సీఐ అజయ్ కుమార్, జిల్లా పరిధిలోని సిఐలు ఎస్సై లు, భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

పబ్లిక్ పరీక్షలలో విద్యార్థులు మంచి మార్కులు సాధించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

పబ్లిక్ పరీక్షలలో విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రతిభ పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ... విద్యార్థుల యొక్క సృజనాత్మకతను వెలికి తీయడం కోసం ఇలాంటి పరీక్ష నిర్వహిస్తున్నామని, గత 25 సంవత్సరాలుగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిభ పరీక్షకు ఐఐటి చుక్క రామయ్య అధ్యక్షతన జరుగుతుందని తెలిపారు.ప్రతిభా పరీక్షకు కు సహకరించిన పాఠశాల యజమాన్యాలకు, విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ తరపున కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గోమాస నరేష్, జిల్లా కమిటీ సభ్యులు స్వామి ,ఆది,గాంధీ, తదితరులు పాల్గొన్నారు.



గణపురం : శనివారం మండలంలోని వివిధ ప్రవేట్ పాఠశాలలు, కేజీబీవీ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రతిభ పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు స్వామి ఆది గాంధీ జిల్లా ఉపాధ్యక్షులు గోమాస నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేట్ ఆస్పత్రులలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి

జిల్లా డిప్యూటీ డిహెచ్ఓ డాక్టర్ శ్రీదేవి


నవతెలంగాణ-భూపాలపల్లి



జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రులలో సాధారణ కానుపులను ప్రోత్సహించాలని జిల్లా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ శ్రీదేవి సూచించారు. శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిహెచ్ మధుసూదన్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని యోధ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, సురక్ష మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులలో ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఆసుపత్రులలో ఉన్న రికార్డులను పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...అత్యవసరము అయితే తప్ప ఆపరేషన్ తో కాన్పులు చేయకూడదని, సాధారణ కానుపులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతినెల విధిగా ఆపరేషన్, గర్భసంచి తీసిన అబార్షన్లు, చేసిన వివరాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో అందించాలని ఆదేశించారు. అనవసరముగా ఆపరేషన్తో కాన్పులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో మాస్ మీడియా అధికారి శ్రీదేవి ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి

నవతెలంగాణ-మహాదేవ్‌పూర్



నిర్లక్ష్యానికి నిన్ను ప్రాణం బలి అయిన సంఘటన శుక్రవారం .రాత్రి మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రాపల్లికోట గ్రామానికి చెందిన బొచ్చు రాజు(35) కాటారం మండలంలో శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయం సమీపంలో కాలేశ్వరం వైపు నుండి వస్తున్న కారుఢీకొనడంతో బొచ్చు రాజుకు తీవ్రగాయాలయ్యాయి. మహాదేవ్‌పూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, ప్రథమచికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడని తెలిపారు. మృతుని మామ గంగయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రసాద్ తెలిపారు. మృతునికి భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు.

తెలంగాణ ఫైనాన్స్ మిషన్ చైర్మన్‌గా సిరిసిల్ల రాజయ్య నియామకంపై హర్షం

నవతెలంగాణ-మల్హర్‌రావు.



తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ గా వరంగల్ మాజీ ఎంపి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సిరిసిల్ల రాజయ్య, సభ్యులుగా సంకేపల్లి సుధీర్ రెడ్డి,నెహ్రూ నాయక్ మాలోత్,ఎం రమేశ్‌ను నియమిస్తూ ప్రభుత్వం, రాష్ట్ర గవర్నర్ తమిలసై సౌందర్‌రాజన్ శుక్రవారం ఉత్తర్వులు జారీచేయడంపై భూపాలపల్లి జిల్లా అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఏవైయు ఉపాధ్యక్షుడు కేశారపు సురేందర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం రాజయ్యను మర్యాద పూర్వకంగా కలిసి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.రాజయ్య నియమించడంపై తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రేవంత్ రెడ్డికి, ఐటి,పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబుకు, పంచాయతీ శాఖ మంత్రి సితక్కకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా కళాశాల వార్షికోత్సవ వేడుకలు'

నవతెలంగాణ-మల్హర్‌రావు.



మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం జిల్లా ఇంటర్ విద్య నోడల్ అధికారి,తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దేవరాజు ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు, వీడ్కోలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్స్ పాల్ మాట్లాడారు. విద్యార్థులు తమ భవిష్యత్తును చదువుతో చక్కగా తీర్చిదిద్దుకోవాలని, చెడు అలవాట్లకు బానిసలు కాకూడదన్నారు. కార్యక్రమానికి ఎంపీపీ చింతల మల్హర్‌రావు విశిష్ట అతిథిగా హాజరై మాట్లాడుతూ టీవీ , సెల్‌ఫోన్‌లకు బానిసలు కాకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రావుల కల్పన మొగిలి,ప్రదనోపాధ్యాయులు మల్కా భాస్కర్ రావు,తిరుపతి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌ను సన్మానించిన ఆర్టీఐ నాయకులు

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రమైన తాడిచెర్ల తహశీల్దార్ కార్యాలయంలో ఇటీవల నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన కె.రవికుమార్ ను సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక కాటారం డివిజన్ కన్వీనర్ చింతల కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆర్టీఐ సభ్యులు మాట్లాడుతూ ప్రజలకు, రైతులకు భూమికి సంబంధించిన ఎలాంటి సమస్యలున్న దళారులను ఆశ్రయించకుండా నేరుగా తహశీల్దార్ కార్యాలయంలో కలవాలన్నారు. ఆర్టీఐ సంబంధించిన ఎలాంటి సమాచారమైన సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ మండల ఉపాధ్యక్షుడు చొప్పరి రాజయ్య, కార్యదర్శి బండి సుధాకర్ సభ్యులు కేశారపు సురేందర్, ఇందారపు రాకేష్,ఇందారపు రంజిత్,గుగ్గిళ్ల రాజు కుమార్, అక్కపాక ఓదెలు,ఇందారపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎంపీడీఓను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-గణపురం

మండల ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన భాస్కర్‌ను శనివారం బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్,మాజీ సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, నాయకులు పేరాల దేవేందర్ రావు ,తోట శ్రీనివాస్,కట్ల శంకరయ్య,బోయిని సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన సింగిల్ విండో డైరెక్టర్లు

నవతెలంగాణ-మల్హర్‌రావు



కాటారం బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు పీఏసీఎస్ డైరెక్టర్లు శనివారం మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు సమక్షంలో హైదరాబాద్ గాంధీ భవన్లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో అయిలి రాజబాపు, మరపాక రాజేశ్వరి, మరపాక వెంకటి, అయితే కష్ణవేణి, తోటపల్లి ప్రశాంత్, దండు రాజయ్య, జక్కుల ఐలయ్య ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, కుంభం రమేష్

ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు


నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతిల ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కేసీఆర్ 70వ జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ పార్టీ అర్బన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పీ వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభ రఘు పతిరావు, భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాని సిద్దులు ముఖ్య అతిథిగా హాజరై భారీ కేక్ కట్ చేసి జనహదయనేతకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, 8వ వార్డు కౌన్సిలర్ నూనె రాజు , బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్ రెడ్డి రాజిరెడ్డి, అర్బన్ ప్రధాన కార్యదర్శి బిబి చారి, జాగతి జిల్లా అధ్యక్షుడు మాడా హరీష్ రెడ్డి, భక్తాంజనేయ స్వామి టెంపుల్ చైర్మన్ గడ్డం కుమార్ రెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ బేతోజ్ వజ్రమని బీబీచారి, గుడాడుపల్లి మాజీ సర్పంచ్ ఉడుత ఐలయ్య, బీఆర్ఎస్ నాయకులు బండారి రవి, లక్ష్మారెడ్డి, రామయ్య, పోలవేణి అశోక్, మచ్చ భద్రయ్య, రవీందర్, కిషన్ రావు, మచ్చ వెంకన్న, శ్రీనివాస్, ప్రవీణ్, భూక

చిట్యాల: మాజీ సీఎం కెసిఆర్ 70 వ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఆరెపల్లి మల్లయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమనికి ముఖ్య అతిథిగా జెడ్పిటిసి గొర్రె సాగర్ హాజరై మాట్లాడారు. కార్యక్రమం లో పి ఏ సి ఎస్ చైర్మన్, కుంభం క్రాంతికుమార్ రెడ్డి, వైస్ చైర్మన్ ఏరుకొండ గణపతి,మాజీ మార్కెట్ చైర్మన్ కొత్తూరి రాజిరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి ఎరుకొండ రాజేందర్ గౌడ్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు ఈర్ల మల్లక్క, నాయకురాలు శ్రీదేవి ఎంపిటిసిలు జంబూల తిరుపతి, కట్కూరి పద్మ నరేందర్, మాజీ సర్పంచ్ లు మహేందర్, శ్రీను, నాగరాజు, పార్టీ జిల్లా, టౌన్ అధ్యక్షులు బుర్ర శ్రీధర్ గౌడ్,యూత్ అధ్యక్షులు మాసు రమేష్ మండల నాయకులు జన్నే యుగేందర్,పిట్టా సురేష్ పాల్గొన్నారు.

మొగుళ్ళపల్లి : మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను మండలకేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద బీఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బలుగూరి తిరుపతి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్, జెడ్పిటిసి జోరుక సదయ్య లు ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రాజేశ్వర్ రావు,సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు చదువు అన్నారెడ్డి, ఎంపిటిసి ల ఫోరం మండల అధ్యక్షులు మంద సుధాకర్,గ్రామ శాఖ అధ్యక్షుడు ఏలేటి నరసింహా రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, నాయకులు గడ్డం రాజు, కత్తి రాజు పాల్గొన్నారు.

మల్హర్‌రావు : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 70వ పుట్టినరోజు వేడుకలు బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జి,పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు శనివారం మండలం కేంద్రమైన తాడిచర్లలో మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి



స్వీట్లు,పండ్లు పంచారు.ఈ కార్యక్రమంలో తాడిచెర్ల ఎంపిటిసి-1 రావుల కల్పన మొగిలి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ మల్కా ప్రకాష్ రావు,మంథని మార్కెట్ డైరెక్టర్ రాజేశ్వర్ రావు, రామిడి గట్టయ్య,మదుసుధన్ రావు,ఆర్ని సత్యనారాయణ, రాజేశం,సదానందం,సతీష్,కామ బాపు పాల్గొన్నారు.

రేగొండ : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 70వ జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ సమీపంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంకం రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. సందర్భంగా జన్మదిన పురస్కరించుకొని బర్త్డే కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సాయిని విజయ ముత్యం, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లివిజన్ రావు, వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు రియాజ్ పాషా, బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు కొలెపాక బిక్షపతి, బిఆర్ఎస్ నాయకులు రూపిరెడ్డి చంద్రారెడ్డి, కొలుగూరి రాజేశ్వరరావు, చిలుకల పాణి, ప్రశాంత రావు, దగ్గు వెంకన్న, బాబురావు, మల్లికార్జున్ అశోక్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ములుగు
21 నుంచి 24 వరకు
మేడారం మహాజాతర
ఆదివారం | ఫిబ్రవరి 18, 2024 | www.navatelangana.com



మేడారం జాతరలో హెలికాప్టర్ సేవలు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

మేడారం జాతరకు వచ్చే భక్తుల కోసం పర్యాటకశాఖ హెలికాప్టర్ సేవలు అందుబాటులోకి తీసుకువచ్చింది. బెంగళూరుకు చెందిన తుంబి ఏవియేషన్ సంస్థ ట్యాక్సీ హెలికాప్టర్‌ను నడుపుతోంది. ఈ సేవలు ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయి. హనుమకొండలోని సెంట్రీగ్యాబ్రియల్ స్కూల్ మైదానం నుంచి మేడారం వరకు సేవలందిస్తోంది. చార్జీలు ఇలా ఒక్కో ప్రయాణికుడికి (అప్‌అండ్ డౌన్) వీఐపీ దర్శనం రూ. 28777లు, జాతరలో ఏరియల్ వ్యూ రైడ్ ఒక్కొక్కరికి రూ.4800చొప్పునరేట్లను నిర్ణయించింది.

వనదేవతలను దర్శించుకున్న ప్రముఖులు

నవతెలంగాణ-తాడ్వాయి



మేడారంసమ్మక్క-సారలమ్మ వనదేవతలను ఇండియన్ అకాడమీ పీడియాట్రిక్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శేష మాధవ్, ప్రొఫెసర్ పీడియాట్రిక్ డాక్టర్ కెఎంసీ, ఎంజీఎం పిల్లల వైద్యనిపుణులు డాక్టర్ సురేందర్‌లు శనివారం వనదేవతలను దర్శించుకున్నారు. పూజారులు ఎండోమెంట్ అధికారులు డోలు వాయిద్యాలతో ఆలయ సాంప్రదాయాల ప్రకారం ఘనంగా స్వాగతం పలికారు. సమ్మక్క-సారలమ్మ పగిడిద్దరాజు, గోవిందరాజు వనదేవతలకు నిలువెత్తు బంగారం, పసుపు, కుంకుమ, చీరే, సారే సమర్పించి ప్ర త్యేక మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనదేవతల సేవలు ప్రతిష్ఠ ఆత్మకమైనవని అని, వనదేవతలను దర్శించుకోవడం పుణ్యప్రదం అని, ఎంతో ఆహ్లాదంగా ఉంది అన్నారు.

జగమేలే తల్లుల కోసం.. ఎదురుచూస్తున్న భక్తజనం





- ఇప్పటికే 40 లక్షలకు పైగా భక్తుల మొక్కులు
- ఆరు కిలోమీటర్ల పరిధిలో భక్తుల విడిది
- లక్షకు పైగా వ్యాపార సముదాయాలు
- జంపన్నవాగు పుణ్య స్థానాలతో పులకిస్తున్న భక్తులు

నవతెలంగాణ-ములుగు

మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర కోసం భక్తజనం తపించిపోతున్నారు. ఈనెల 21 నుండి 24 వరకు అంగరంగ వైభవంగా చిలకల గుట్ట నుండి మేడారం గద్దెను అధిష్టించి సమ్మక్క తల్లి, కన్నెపల్లి నుండి సార్లమ్మ తల్లి, పడగిద్దరాజు గోవిందరాజుల ఆగమనం కోసం కొట్లాదిమంది భక్తులు ఎదురుచూస్తున్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మాగసిద్ధ పౌర్ణమి రోజు వనం నుండి జనంలోకి చేరే సమ్మక్క సారలమ్మ తల్లులకు మొక్కులు చెల్లించడం ఆనవాయితీగా వస్తుంది. అయితే ఆదివాసి గిరిజన సాంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టేలా గుడి, గోపురం లేకుండా అర్చన, అభిషేకం లేని జాతరగా ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరు దక్కించుకున్న మేడారం జాతరకు దేశం నలుమూలల నుండి పలు రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు మేడారం చేరుకుంటారు. విదేశాల్లో స్థిరపడ్డ భారతీయులు సైతం మేడారం జాతరకు వెళ్లి మొక్కులు చెల్లించుకోవడం ఏళ్ల తరబడి ఆనవాయితీగా వస్తుంది. అత్యంత వైభవంగా మహిమాన్విత తల్లులుగా చరిత్ర మేడారం జాతర. మరో రెండు రోజులు మాత్రమే గడువు ఉండగా ఇప్పటికే పెద్ద ఎత్తున మేడారం జాతర కోసం భక్తులు విడిది చేశారు. మేడారం చుట్టుపక్కల ఆరు కిలోమీటర్ల పరిధిలో భక్తజన సందోహం కనిపిస్తుంది. భక్తుల కోసం చుట్టుపక్క గ్రామాలైన రెడ్డిగూడెం, కొత్తూరు, కన్నెపల్లి, ఊరటం, ఏలుబాక తదితర గ్రామాల్లో విడి కేంద్రాలను ఆయా గ్రామస్తులు ఏర్పాటు చేశారు. సుమారు లక్షకుపైగా వ్యాపారులు మేడారం తరలివచ్చే కోట్లాదిమంది భక్తులకు సౌకర్యాల కోసం దుకాణ సముదాలను ఏర్పాటు చేసుకున్నారు. ఏది ఏమైనా మేడారం జన జాతర జగమేలే తల్లుల ఆగమనం కోసం భక్తజనం ఎదురుచూస్తున్నారు.



వనదేవతలను దర్శించుకున్న ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాలరావు

నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతలను శనివారం ప్రభుత్వా సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు దర్శించుకున్నారు. మొదటిసారిగా మేడారం వచ్చిన ఆయనకు ఎండోమెంట్ అధికారులు, పూజారులు ఘన స్వాగతం పలికి ఆలయ సంప్రదాయం ప్రకారం ఎండోమెంట్ అధికారులు పూజారులు ఆయనకు పట్టు వస్త్రాలు సమర్పించారు. డోలు వాయిద్యాల నడుమ దేవతల గద్దెల వద్దకు తీసుకువెళ్లారు. ఆయన దేవతలకు పసుపు, కుంకుమ, బెల్లం, పూలు, సీర, సారే, పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సలహాదారుగా అవకాశం వచ్చేత మొదటిసారిగా మేడారం సమ్మక్క సారలమ్మ దేవతలను దర్శించుకున్నాను అన్నారు. వనదేవతల దీవెనలు ప్రభుత్వానికి ఉండాలని కోరారు, ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలకే మహా జాతర రావడంతో ప్రభుత్వం భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసిందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి 70 రోజులలో అద్భుతమైన పాలిన అందిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దళిత గిరిజన బహుజన ప్రజలు అంటే ఎంతో ప్రేమ అని అందుకే ఆయన మొదటి పార్టీ కార్యక్రమాన్ని ఇంద్రవెల్లిలో మొదలు పెట్టారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసేలా రూపకల్పన చేస్తుందని తెలిపారు. ఇప్పటికే 25 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. కచ్చితంగా 6గ్యారంటీలు ప్రభుత్వం అమలు చేస్తుందని హామీ ఇచ్చారు. 100 రోజుల్లో అన్ని పథకాలు అమలు చేస్తామని, ప్రజలకు మరింత సేరువగా మరింత సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.



పదోన్నతులు, బదిలీలు వెంటనే చేపట్టాలి

- ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు శిరుప సతీశ్ కుమార్

నవతెలంగాణ-ములుగు

పదోన్నతులు, బదిలీలు వెంటనే చేపట్టాలని, డీఏలు తక్షణమే ప్రకటించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు శిరుప సతీశ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్టీయూ భవన్‌లో జిల్లా అధ్యక్షుడు శిరుప సతీశ్ కుమార్ అధ్యక్షతన జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు శిరుప సతీశ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీలు వెంటనే చేపట్టాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను చెల్లించాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ప్రధాన కార్యదర్శి ఏళ్ళ మధుసూదన్ మాట్లాడుతూ పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించాలని, సమగ్ర శిక్ష పరిధిలో పనిచేసే కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు , కేజీబీవీ ఉద్యోగులకు మినిమం టైం స్కేల్‌ను అమలు చేయాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు వెంటనే బదిలీలు వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోలం క్రిష్ణయ్య జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు బానోత్ విజయ్, జిల్లా ఉపాధ్యక్షుడు మూడ్ కసన్ సింగ్, జిల్లా ఉపాధ్యక్షుడు బండారు జగదీశ్, జిల్లా కార్యదర్శి బంగారు నాయుడు వివిధ మండలాల ప్రధాన బాధ్యులు దాసరి రామ్మూర్తి, లకావత్ శ్రీనివాస్ నాయక్, విష్ణుమూర్తి,, రామా రావు, రమణయ్య కందిక రాజు, జన్ను శ్యామ్సన్, మంచర్ల టవి వీరభద్రం, కార్యవర్గ సభ్యులు లవనిక, పాడియా రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సత్యనారాయణ మృతి బాధాకరం : మంత్రి సీతక్క

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండల కేంద్రానికి చెందిన నిమ్మగడ్డ సత్యనారాయణ మృతి బాధాకరం అని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. శనివారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకట కృష్ణ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన నిమ్మగడ్డ సత్యనారాయణ, సురపనేని విజయ సారథి కుటుంబ సభ్యులను మంత్రి సీతక్క పరామర్శించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ సూరపనేని విజయ సారథి మరియు నిమ్మగడ్డ సత్యనారాయణ మృతి విచరకరమన్నారు. వారి చిత్రపటాల వద్ద పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చారు.

త్రాగునీటి పంపుసెట్ ప్రారంభించిన సీతక్క

మండల కేంద్రంలో రంగాపురం కాలవ వద్ద నివసిస్తున్న ప్రజలు నీటి వసతి లేక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న సీతక్క ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం తన స్వంత నిధులతో బోరింగ్ వేయించి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కిషాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు రాజేందర్, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు జెట్టి సోమయ్య, నాగేందర్ రావు, పెండెం శ్రీకాంత్, వెంకటేశ్వర్ రావు, ఏడుకొండలు, సూది రెడ్డి జయమ్మ, నాగమణి, జోగా శేఖర్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-మంగపేట



ఇటీవల అనారోగ్యంతో మరణించిన మండలంలోని రమనక్కపేట గ్రామానికి చెందిన ముస్కే గ్రేస్ మంత్ కుటుంబానికి శనివారం ప్రజాసేవ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు 5000 రూపాయల నగదును 25 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా ప్రజాసేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గుడివాడ శ్రీహరి మాట్లాడుతూ ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు సాయం చేయడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. దాతల సహకారంతో సేవా కార్యక్రమాలు మరింత ఎక్కువగా చేసే అవకాశం లభిస్తుందని తెలిపారు.నేడు ప్రజాసేవ ట్రస్ట్ అధ్వర్యంలో చేసిన సేవా కార్యక్రమాలకు ఆసరాగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు సహకరించడ పట్ల హర్షం వ్యక్తం చేసి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాసేవ చారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షుడు కుడుముల లక్ష్మి నారాయణ, గౌరవ సలహాదరులు చిట్టీమల్ల సమ్మయ్య, గుండేటి రాజుయాదవ్, సాధనపల్లి కరివర్ధన్, చల్లగురుగుల తిరుపతి, బీసా సాంబయ్య, పిల్లలమర్రి వేణు, గౌని రమేష్, ముప్పారపు సందీప్, గందం కిషోర్, నాగేందర్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

జాతరలో మీడియా పాత్ర కీలకం



- మీడియా ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి సీతక్క
- మేడారం జాతర పుస్తక అవిష్కరణ



నవతెలంగాణ-ములుగు

జాతర విజయవంతం చేయడంలో మీడియా కీలక పాత్ర పోషించాలనీ పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి,స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మేడారం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఉమ్మడి వరంగల్ జిల్లా మీడియా ప్రతినిధులతో శనివారం ఏర్పాటు చేసిన మీడియా ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేకంగా రూపొందించిన పుస్తకాన్ని, మీడియా టీ షర్ట్‌లను మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శబరిష్‌లతో కలిసి అవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జాతర విజయవంతం చేయడంలో మీడియా కీలక పాత్ర పోషించాలని అన్నారు. జాతరకు రాలేని భక్తులకు మీడియా ప్రసార సాధనాల ద్వారా ఇంట్లోనే టెలివిజన్ చూస్తూ వన దేవతల దర్శనం చేసుకునే అవకాశం ఉంటుందని, సమ్మక్క సారలమ్మ మహా జాతర కీర్తి ప్రతిష్టలు ప్రపంచ నలుమూలల తెలిసే విధంగా కవరేజ్ చేయాలని అన్నారు. జాతరలో కవరేజ్‌కి వచ్చే మీడియా ప్రతినిధుల కోసం ప్రత్యేకంగా మీడియా సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని మీడియా ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలిపారు.అనంతరం మేడారం జాతరకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు రూట్ మ్యాప్‌తో ఉన్నా వీడియోను రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీజ, ఏటూరునాగారం అదనపు ఎస్పీ సిరిషెట్టి సంకీర్త్, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, సమాచార శాఖ అనడపు డైరెక్టర్ లక్ష్మణ్, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎండీ రఫీక్, ఏపీఆర్ఓ వేణు ఇతర అధికారులు పాల్గొన్నారు.



జాతరలో బైక్ అంబులెన్స్ సేవలు

- ప్రారంభించిన మంత్రి సీతక్క

నవతెలంగాణ-ములుగు

శనివారం మేడారం గిరిజన మ్యూజియంలో బైక్ అంబులెన్స్‌లను మంత్రి అనసూయ సీతక్క, హెల్త్ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా, హెల్త్ కమిషనర్ ఆర్‌వి కర్ణన్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ప్రత్యేక అధికారులు ఎస్. కృష్ణ ఆదిత్య, రాధిక గుప్త, ప్రతిమ సింగ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మేడారం జాతరలో భక్తుల రద్దీ పెరుగుతుందని ఆపద సమయంలో భక్తులకు సేవలు అందిచనికి నూతనంగా బైక్ అంబులెన్స్‌లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. జాతరలో 40 బైక్ అంబులెన్స్‌లు ఏర్పాటు చేసినట్లు, ఇందులో 21 రకాల వస్తువుల కిట్ ద్వారా భక్తులు వైద్యం అందించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా రద్దీ ఉండే ప్రాంతాలలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. జాతరకు వచ్చే భక్తులు ఇబ్బందులూ పడకుండా సమన్వయంతో దేవతల దర్శనం చేసుకోవాలని ఆపద సమయంలో సేవలు అందించే అంబులెన్స్‌కి దారి ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, జిల్లా వైద్య అధికారి ఆలెం అప్పయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మేడారం జాతరలో విస్తృత వైద్య సేవలు

- జాతరలో ఫుడ్ పాయిజన్ కాకుండా చూడాలి
- హెల్త్ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా
- హెల్త్ డైరెక్టర్ ఆర్‌వి కర్ణన్



నవతెలంగాణ-ములుగు

మేడారం హరిత హోటల్ వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా, హెల్త్ డైరెక్టర్ ఆర్‌వి కర్ణన్ ప్రత్యేక సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి అనసూయ సీతక్క హాజరయ్యారు. ఈ సంధ్బంగా మంత్రి మాట్లాడుతూ మేడారం జాతరలో భక్తులకు విస్తృత వైద్య సేవలు అందించాలని భక్తుల రద్దీ పెరుగుతున్నా దృష్ట్యా వైద్యులు నిరంతరం అందుబాటులో ఉండాలని అన్నారు. వైద్యులు దేవుడితో సమానం అని అమ్మ జన్మిస్తే వైద్యులు పునర్జన్మ ఇస్తారని జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని వైద్య సదుపాయాలు, మందులు అందుబాటులో ఉండాలని అన్నారు.హెల్త్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ క్రిస్టినా మాట్లాడుతూ జాతరలో ముఖ్యంగా ఫుడ్ పాయిజన్ కాకుండా చూడాలని ఫుడ్ సేఫ్టీ అధికారుల పాత్ర కీలకంగా ఉంటుందని, జాతరలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపులు భక్తులకు తెలిసే విధంగా సైన్ బోర్డ్‌లు ఏర్పాటు చేయాలని అన్నారు. గద్దెల ప్రాంగణంలో తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపంలో 24/7 వైద్య సేవలు అందించాలని మెడిసిన్ కూడా అందుబాటులో ఉండేలాచూసుకోవాలనిఅన్నారు. హెల్త్ డైరెక్టర్ ఆర్‌వి కర్ణన్ మాట్లాడుతూ 40 జీవికే అంబులెన్సు సేవలు భక్తులకు నిరంతరం అందుబాటులో ఉంటాయని తెలిపారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలలో నిరంతరం వైద్య సిబ్బంది ఉండే విధంగా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా జంపన్న వాగు పరిసర ప్రాంతాల్లో గజ ఈతగాళ్లు ఉండేలా చూడాలని క్యూలైన్‌లో ఉండే భక్తులకు ఓఆర్ఎస్ అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్, జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, జిల్లా వైద్య అధికారి డాక్టర్ అలేం అప్పయ్య, సామాజిక ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ జగదీష్, ఏటూరునాగారం ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ సురేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



జాతరలో అన్ని సౌకర్యాలు కల్పించాలి

నవతెలంగాణ-తాడ్వాయి

మేడారం జాతరకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. శనివారం మేడారం హరిత హెటల్‌లో అర్‌డబ్లుఎస్, ఎలక్ట్రిసిటీ అధికారులతో మంత్రి సమీక్ష సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ నెల 21 నుండి 24 వరకు జరిగే సమ్మక్క-సారలమ్మ మహా జాతర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. త్రాగు నీటి కొరత లేకుండా చూడాలన్నారు. టాయిలెట్స్ ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. మరుగుదొడ్లు ఉన్నచోట ప్లాస్టిక్ బకెట్స్‌ను అదనంగా ఏర్పాటు చేయాలన్నారు. పార్కింగ్ ప్రదేశాలు, మరుగుదొడ్లలను సూచించేందుకు బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు.మంచినీటి సరఫరాకై ఏర్పాటు చేసిన ట్యాన్కులో వాటర్ నిడుగా ఉండేలా ఎప్పటి కప్పుడు పర్యవేక్షించలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శబరిష్, అదనపు కలెక్టరు శ్రీజ, ఆర్‌డిఓ సత్యపాల్ రెడ్డి, ఆర్‌డబ్లుఎస్, ఎలక్ట్రిసిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలోని చల్వాయి గ్రామంలో శనివారం బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు నామ్ పూర్ణచందర్ అధ్యక్షతన మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామ కమిటీ కార్యకర్తలు కేక్ కట్ చేసి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఆడంబరంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షుడు పూర్ణచందర్ బిఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీసం సమ్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి నరసింహ నాయక్ మండల అధికార ప్రతినిధి మధుసూదన్ రెడ్డి, రైతు కోఆర్డినేటర్ బొల్లం ప్రసాద్,మండల ఉపాధ్యక్షులు చుక్క గట్టయ్య, మండల నాయకులు సత్తు భద్రయ్య, అజ్మీర సురేష్, రేండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన సందర్భంగా మండలంలోని పసర గ్రామంలో శనివారం బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తాటికొండ శ్రీనివాసచారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 47మంది కార్యకర్తలు రక్తదానం చేసినట్లు శ్రీనివాస్ తెలిపారు.ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాల వ్యవధిలో కేసీఆర్ అమలుపరిచిన అనేక సంక్షేమ పథకాలను కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కృషిచేసి రాష్ట్రాన్ని సాధించిన ఘనుడు కేసీఆర్ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు ఏకుల ధనంజయ,ఎంపిటిసి వెలిశాల స్వరూప, రాంనగర్ సర్పంచ్ మోహన్ రాథోడ్, మండల ప్రధాన కార్యదర్శి లాకావత్ నర్సింహా నాయక్, మండల ఉపాధ్యక్షుడు అజ్మీర సురేష్, గోవిందరా వుపేట గ్రామ అధ్యక్షుడు అక్కినపల్లి రమేష్, బురెడ్డి మధుసూదన్ రెడ్డి, కృష్ణ, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

మంగపేట : మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా జరిపాయి. శనివారం కేసీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా మండల శాఖ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని కస్తూరిబాయి వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి వృద్ధులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర సాధనలో అలుపెరగని పోరు సల్పిన కేసీఆర్ అన్నీ వర్గాల ప్రజల అభ్యున్నతికి పని చేశాడని కొనియాడాడు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజు యాదవ్, పిఏసిఎస్ డైరెక్టర్ నర్రా శ్రీధర్, ఎస్కే కుర్బాన్ అలి, చిట్టిమల్ల సమ్మయ్య, చల్లగురుగుల తిరుపతి, మహిళా నాయకులు గొస్కుల లక్ష్మీ, పంపాన పార్వతి, ఝాన్సీ, కృష్ణ వేణి, సుంకోజు ప్రశాంత్, నిమ్మగడ్డ ప్రవీణ్, గుడివాడ శ్రీహరీ తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల ఆశయాలతో పనిచేస్తా

- సోషల్ వర్కర్ గుండెబోయిన రవిగౌడ్

నవతెలంగాణ-ములుగు

మహనీయల ఆశయాలతో పని చేస్తూ సమాజ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ప్రజా సంఘాల సమన్వయ కమిటీ నాయకులు సోషల్ వర్కర్ గుండెబోయిన రవిగౌడ్ అన్నారు. శనివారం తన పుట్టినరోజు సందర్భంగా విన్నుతారీతిలో సర్వాపూర్‌లో గత మూడు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రంగా కడిగి పాలతో శుద్ధి చేసి పూల మాల వేశారు. ఈ సందర్భంగా గుండెబోయిన రవిగౌడ్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ఫలాలు అన్ని వర్గాల ప్రజలు అనుభవిస్తున్నారని రవి గౌడ్ అన్నారు. ప్రతి వారు పూజించే దేవుళ్ళ లాగానే ప్రతి ఇంటిలో అంబేద్కర్, మహనీయుల ఫొటోలు ఉంచుకోవాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రతి గ్రామాల్లో మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని, సమాజాన్ని చైతన్యం చేస్తాయని అన్నారు.

మండల సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో తేజస్వినికి ప్రథమ స్థానం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని డిఇఓ మహబూబాబాద్ ఆదేశాలతో ఎఫ్‌పిఎస్‌టి, టిబిఎస్‌ఎఫ్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో జడ్‌పిహెచ్‌ఎస్ కేసముద్రం (స్టేషన్) పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో జడ్‌పిహెచ్‌ఎస్ కల్వల పాఠశాలలో 9వ తరగతి (ఇ.మీ) చదువుతున్న కడారి తేజస్విని ప్రథమ స్థానంలో నిలిచిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ తెలిపారు. ఈనెల 20న జరగబోయే జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో పాల్గొంటుందని తెలిపారు. మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలబడడం పై పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు చీకటి వెంకట రామనరసయ్య, రాగి బిక్షపతి, వేముల నాగేందర్, ఉపాధ్యాయ బృందం తేజస్విని అభినందించారు.

మేడారం భక్తులు ఇంటి వద్ద జాగ్రత్తలు తీసుకోవాలి

నవతెలంగాణ-దామెర

శనివారము మేడారం వెళ్లే భక్తులు ఇంటి వద్ద పలు జాగ్రత్తలు తీసుకోవాలని పరకాల రూరల్ సీఐ రంజిత్ రావు అన్నారు. ఇంట్లో విలువైన వస్తువులు ఏవి ఉంచరాదని తెలిపారు . దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున వెళ్లేటప్పుడు పక్కన ఉన్న ఇంటివారికి విషయాన్ని తెలియపరచి తమ ఇంటి వైపు చూడమని చెప్పాలని అన్నారు .లేని సందర్భంలో సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం తెలియపరచినచో ఆ ఇంటిని తమ పెట్రోలింగ్ పోలీసు లు గమనిస్తారని తెలిపారు.



లక్ష్యంతో విద్యనభ్యసిస్తేనే సీఏ సాధ్యం

- **ఐసిఏఐ వరంగల్ బ్రాంచ్ చైర్మన్ ఆర్.హరికృష్ణ**

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

లక్ష్యంతో చదివితే సీఏ సాధించవచ్చునని ఐసిఏఐ వరంగల్ బ్రాంచ్ చైర్మన్ రాయబారపు హరికష్ణ పేర్కొన్నారు. శనివారం హనుమకొండలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినీలకు కెరీర్ కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ చార్టెడ్ అకౌంట్‌లో రాణించాలంటే పదవ తరగతి ఉత్తీర్ణులయ్యాక ఇంటర్మీడియట్ విద్యా సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో నిర్వ హించే సిఏ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి అనంతరం సీఏ విద్యను అభ్యసించవచ్చని తెలిపారు.



140 కోట్ల భారతదేశ జనాభాలో 3.8లక్షలమంది చార్టెడ్ అకౌంట్లు మాత్రమే సేవలందిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో కెరీర్ కౌన్సిలర్లు దివ్య,నిఖిత హెచ్ఎంఉమా,పద్మ, విద్యార్థినిలు పాల్గొన్నారు.

ఫార్మసి విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

- **డీన్ ఆచార్య గాదె సమ్మయ్య**

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఫార్మసికి విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని ఫార్మసీ డీన్ ఆచార్య సమ్మయ్య అన్నారు.శనివారం ములుగు రోడ్డులోని సహస్ర ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మస్యూటికల్ సైన్సెస్‌లో ట్రెడిషనల్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆచార్య గాదే సమ్మయ్య విద్యార్థులను ఉద్దేశించి గాదేసమ్మయ్య మాట్లాడు తూ ఫార్మసిస్టులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని ఫార్మా మ్యానుఫ్యాక్చ రింగ్ రంగంలో ఫార్మసీ విద్యార్థినీ విద్యార్థులు ఎదగాలని నాణ్యమైన ఫా ర్మరంగంలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ డాక్టర్ రమేష్, ప్రిన్సిపాల్ గన్ను ప్రవీణ్‌కుమార్, డైరెక్టర్ డాక్టర్ ధీరజ్, డాక్టర్ కీర్తి భారతి, డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ అనిల్ కుమార్, అధ్యాపక బందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



19న జ్ఞాన సరస్వతిదేవి విగ్రహ ప్రాణప్రతిష్ట

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని జడ్పీ హెచ్ ఎస్ పర్వతగిరి పాఠశాలలో 19న శ్రీ జ్ఞాన సరస్వతి దేవి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు 1987-88 బ్యాచ్ కమిటీ నిర్వాహకులు తెలిపారు. 19న ఉదయం 9గంటలకు జరుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఎంపీడీవోను కలిసిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి ఎంపీడీవోగా నూతనంగా భాధ్యతలు చేపట్టిన ఎం.శంకర్‌ను శనివారం ఎంపీపీ కమల, వైస్ ఎంపీపీ రాజేశ్వరరావు, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మహ్మద్ సర్వర్, ఎంపీటీసీలు మాడుగుల రాజు, కోల మల్లయ్య, కర్మిళ్ళ మోహన్ రావు, సూర రమేష్, మాలోత్ కాంతమ్మ, భూక్య భాస్కర్, షేక్ షబ్బీర్, రంగుకుమార్, పట్టాపురం ఏకాంతం, రంగు జనార్ధన్, మాలోత్ లాలు, బాల్లె వెంకటరాజు లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం



- **బీకేఎన్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు కే.కాంతయ్య**

నవతెలంగాణ-హనుమకొండ

కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని బి కే ఎం యు రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం బీకేఎంయు జిల్లాకౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ఉపాధిపథకం 100 రోజుల నుండి 250 రోజులకు పెంచాలని రోజుకూలి 600 ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలు గత ఎన్నికల హామీ ఇవ్వడం జరిగింది అని ఆ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది గ్రామీణ ప్రాంతంలో నివసిస్తున్న పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఇల్లు ఇప్పించాలని ప్రభుత్వ భూములు ఇప్పటివరకు వేసుకున్న గుడిసెలకు పట్టాలి ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మార్చి 3,4 తేదీల్లో జరుగు బి కే ఎంయు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు హనుమకొండ జిల్లాలో జరుగుతాయని జిల్లా కమిటీ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతి మాట్లాడుతూ సమావేశాలకు పూర్తి సహకారం అందిస్తామని వ్యవసాయ కూలీలు భవిష్యత్తులో మీ హక్కుల కోసం ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి బికేయు జిల్లా అధ్యక్షులు మంచాల తిరుపతి అధ్యక్ష వహించగా జిల్లా కార్యదర్శి కర్రే లక్ష్మణ్, రాష్ట్ర సభ్యులు మధ్యల ఎలేష్ ,మునిగాల బిక్షపతి, బొట్టు బిక్షపతి, మహేందర్, శిరీష, సురేష్ రమా దేవా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని విశ్వ జెనిత్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో శనివారం స్వయం స్వపరిపాలన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యా యులై పాఠాలు బోధించి పలువురిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఈఓగా అఫిజా, ఎంఈఓగా యాస్మీన్ ప్రిన్సిపల్‌గా వైష్ణవి బాధ్యతలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 48 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ ఎర్రబెల్లి హరికుమార్ మాట్లాడు తూ క్రమశిక్షణ యే ఉన్నతవిద్యకు దారి అని విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మండలం లోని గోపనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శనివారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం జె.లింగమూర్తి మాట్లాడుతూ విద్యార్థులే ఉపాధ్యాయులుగా పాత్రను పోషిస్తూ, తమ అత్యుత్తమమైన ప్రతిభను ప్రదర్శిస్తూ, చక్కగా భోదించారని, ఉపాధ్యాయ వత్తి పవిత్రమైనదని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ సబ్జెక్టులలో బోధించిన విద్యార్థులు భోదనలోని తమ అనుభవాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు రశ్మిత, శివ కుమార్, ఆకాశ్, శివప్రసాద్,అరుణేశ్వర్, శ్రీజ, రక్షిత, అక్షిత, శతి, ప్రణయ్,పూర్ణచందర్,శ్రావణి,ధనుష్, ఉపాధ్యాయులుగా వ్యవరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, వాసవి, రమేష్, గఫార్, సదానందం పాల్గొన్నారు.

నర్సంపేట : ఇటుకాలపెల్లి జిల్లా ప్రజాపరిషత్ సెకండరీ పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. శనివారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పీ.రమాదేవి పర్యవేక్షణలో విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులు ఒక్క రోజు ఉపాధ్యాయులులుగా వ్యవహరించి ప్రతిభను చాటుకున్నారు. ప్రధానోపాధ్యాయులుగా ఎండీ.రోష్ని, డీఈవోగా డీ.రుత్విక్, ఎంఈవోగా బీ.నిఖిల్ పాత్రలు పోషించగా తదితర విద్యార్థులు ఉపాధ్యాయులుగా బోధనలు అందించారు. న్యాయ నిర్ణయితలుగా ఆర్.కృష్ణారెడ్డి, టీ.తిరుపతిరావు, కే.రత్నమాల వ్యవహరించారు. అత్యుత్తమ ప్రతిభను చాటుకున్న భానోతు కార్తీక్, మూడు దివ్య, బొంత మధులతను అభినందించారు.

ఈ వేడుకల్లో ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి మాట్లాడుతూ విద్యార్థులు విద్యా నైపుణ్యం భవిష్యత్ తరాలకు వెలుగుబాటలుగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జీ.కిరణ్, సీహెచ్. రమేష్, ఏ.రవీందర్, మాజీ సర్పంచ్ మండల రవీందర్, ఎస్ఎంసీ మాజీ చైర్మన్ తాళ్లపల్లి అశోక్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-పర్వతగిరి

కేసీఆర్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లునావత్ కమల పంతులు, జడ్పీ కో ఆప్షన్ సర్వర్, వైస్ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వరరావు, మండల అధ్యక్షుడు రంగుకుమార్, మాజీ ఏఎంసి డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం, మండల కోఆప్షన్ సభ్యుడు ఎస్కే షబ్బీర్అలీ, ఎంపిటిసిలు మాడుగుల రాజు, కరిమిళ్ళ మోహన్ రావు, కోల మల్లయ్య, భూక్య భాస్కర్, సూర రమేష్, మాలోత్ కాంతమ్మ, మాజీ ఉపసర్పంచ్ రంగు జనార్ధన్, చీమల బిక్షపతి, పిఏసిఎస్ డైరెక్టర్ మట్టపల్లిగోపాల్‌రావు, దొనికెన రాజు, బాల్లే వెంకట్ రాజ్, పిండి వెంకటేశ్వర్లు, బొట్ల శ్రీకాంత్, బొట్ల భాస్కర్, చిన్నపాక శ్రీకాంత్, చిన్నపెల్లి అజయ్, బర్ల హరీష్, యాకూబ్ పాల్గొన్నారు.



పిచ్చికుక్కల దాడితో పశువుల మృత్యువాత

- **భయంతో బెంబేలెత్తుతున్న జనాలు**

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని కౌకొండ, సర్వాపూర్ గ్రామాల లో కొద్ది రోజుల క్రితం పిచ్చి కుక్కల దాడిలో పశువులు గాయపడి ఇటీవల కొన్ని పశువులు మృత్యువాత పడ్డాయి. శనివారం అల్లే అనిల్ కు చెందిన దుడ్డే, గోల్కొండ మోహన్ బర్రె అరుస్తూ జనాల వెంట పడడంతో గ్రామస్తులు బెంబలెత్తిపోయారు. వెంటనే కొంతమంది దానిని బంధించి చెట్టుకు కట్టేశారు. ఇప్పటికి సర్వపూర్ గ్రామంలో నాలుగు పాడి గేదెలు, కౌకొండ గ్రామంలో ఒక ఆవు మూడు గేదెలు మత్యువాత పడ్డాయి. ఇంకా ఎన్ని గేదెలు మృత్యువాత పడతాయి అని పశువుల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పశు సంచార వాహనానికి కాల్ చేస్తే ఎర్రి లేచిన పశువులకు చికిత్స లేదని వాటిపై బకెట్లతో నీరు పోయ మని చెప్పినట్లు తెలిపారు. కొద్దిరోజుల క్రితం పిచ్చికుక్కల స్వైర విహారంతో పిల్లలను, వృద్ధులపై విచక్షణ రహితంగా దాడిచేసినా సంబంధిత అధికారులు నాయకులు పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామాల్లో పిచ్చికుక్కలు లేకుండా చర్యలు చేపట్టాలని కోరారు. పశువుల మృతితో రైతులు లక్షల్లో నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.



కరాటే పోటీల్లో శివాని విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-నర్సంపేట

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో శివాని పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రతిభను కనపర్చారు. ఇటీవల పద్మశాలి గార్డెన్‌లో నేషన్ ఇన్విటేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో శివాని పబ్లిక్ స్కూల్ (గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్)కు చెందిన 13 యేండ్ల విభాగంలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభను చాటుకొని బంగారు, రజత, కాంస్య పతకాలను సాధించారు.



ఈ విద్యార్థులను పాఠశాల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు, డైరెక్టర్‌లు డాక్టర్ కంభపాటి ప్రతాప్, శ్రీరామ్ కిరణ్, బాలాజీ సాయి విశ్వనాథ్, కొకంచి రామకృష్ణ, గంథం స్వాతి దేవేందర్, గిరిగాని రాహుల్, ప్రిన్సిపాల్ మొలుగూరి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మహబూబాబాద్-జనగామ
ఆదివారం | ఫిబ్రవరి 18, 2024 | www.navatelangana.com

అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా

ఒకరి మృతి, మరొకరికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని చంద్రుతండా గ్రామ పరిధిలో ట్రాక్టర్ బోల్తా పడి ఒకరు మరణించగా, మరొకరికి తీవ్ర గాయాలైన ఘటన శనివారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం అదే గ్రామానికి చెందిన భూక్య రాజు తన భార్య భూక్య జయ(35) భార్యభర్తలు ఇరువురు కలిసి ట్రాక్టర్ పై మాన్ సింగ్ తండా నుంచి ఎరువుల బస్తాలు తీసుకొస్తున్నారు. ఈక్రమంలో ట్రాక్టర్ అదుపు తప్పి పక్కనే గల కాలువలో పడింది. గమనించిన స్థానికులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే భూక్య జయ మరనించినట్లు నిర్ధారించారు. రాజుకు తీవ్ర గాయాలైయ్యాయి. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పిజిటి హిందీ ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్

- నియామక పత్రం అందుకున్న తేజావత్ వీరేందర్



నవతెలంగాణ-గూడూరు

తెలంగాణ రాష్ట్ర గురుకుల బోర్డు విడుదల చేసిన గురుకుల ఉపాధ్యాయ పిజిటి హిందీ ఫలితాలలో రాష్ట్ర స్థాయి మొదటిర్యాంకును మండలంలోని గుండెంగా గ్రామపంచాయతీ దంజ్యా తండాకు చెందిన తేజావత్ వీరేందర్ సాధించారు. ఈ మేరకు నియామక పత్రాన్ని రాష్ట్ర గురుకులాల బోర్డు డిప్యూటీ డైరెక్టర్ తిరుపతిరెడ్డి,హైదరాబాద్ ఆర్సిఓ సదయ్య చేతుల మీదుగా అందుకున్నారు. తేజావత్ బొంధ్యా, బుజ్జిల దంపతుల పెద్ద కుమారుడు దేవేందర్ నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబంలో జన్మించి విద్యను నమ్ముకుని మట్టిలో మాణిక్యంగా పిజిటి ర్యాంకు సాధించారు.ఈకృషి వెనక తన యొక్క కుటుంబ సభ్యుల సహకారంతో నా యొక్క లక్ష్యాన్ని సాధించానని పేర్కొన్నారు.

ఇంటర్, పది పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

- పరీక్షలు జరిగే ప్రదేశాల్లో 144 సెక్షన్ అమలు - కలెక్టర్ శివలింగయ్య ఆదేశాలు



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా వ్యాప్తంగా ఈనెల 28 నుంచి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ పరీక్షలకు, మార్చి 18 నుంచి ప్రారంభమయ్యే 10వ తరగతి పరీక్షలకు సంబంధించిన ఏర్పాట్లను పకడ్బందీగా అమలు చేయాలని, పరీక్షలు జరుగుతున్న ప్రాంతాల్లో పరీక్షల సమయానికి 144 సెక్షన్ అమల్లో ఉంటుందని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో శనివారం ఆయన అధికారులతో ఆయా పరీక్షలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 28 నుండి మార్చి 16 వరకు ఇంటర్ పరీక్షలు జిల్లా వ్యాప్తంగా 18 కేంద్రాల్లో జరుగుతాయని, మొదటి సంవత్సరంలో 4,361 మంది విద్యార్థులు, రెండవ సంవత్సరంలో 4,776 మంది, మొత్తం 9,137 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే పదవ తరగతి పరీక్షలు వచ్చే నెల 18 నుండి ప్రారంభమవుతాయని 41 కేంద్రాలలో 6,698 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు హాజరవుతారన్నారు. ప్రతి మూడు లేదా నాలుగు పరీక్ష కేంద్రాలకు ఒక ఫ్లయింగ్ స్క్వాడ్‌ను నియమించాలని చెప్పారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎక్కడా కూడా తప్పులు దొరలకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఏసీపి దామోదర్ రెడ్డి, ఇంటర్మీడియట్ జిల్లా అధికారి బైరు శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము, ఎంపీడీసీఎల్ ఎస్సీ వేణుమాధవ్, డిపిఓ రంగాచారి, వివిధ శాఖల సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య పరీక్షలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

- జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ ఏ.అంబరీష్

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని వైద్య పరీక్షలపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ ఏ.అంబరీష్ తెలిపారు. శనివారం ఐడిఓసిలోని జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో సీనియర్ ట్యూబర్క్యులోసిస్ లాబోరేటరీ సూపర్వైజర్స్, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్స్‌లకు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ లఅంబరీష్ అధ్యక్షతన సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ రెండు వారాల నుంచి దగ్గు ఉన్నచో తెమడ పరీక్ష, అవసరమైతే ఎక్స్ రే తీయించుకోవాలని దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో స్పూటర్ క్యాంప్స్ పెట్టాలని, డిబిటి ఆన్లైన్లో చేయాలని, అదే విధంగా టీబి ఉన్నవారికి 500 రూపాయలు, పోషకాహారం కోసం ఇవ్వడం జరుగుతుందని ఇది పేషెంట్లు అందరికీ అందేటట్టు చూడాలని, అవుట్ కం పెంచాలని, క్యూ రేటు కూడా 90% ఎక్కువ ఉండే విధంగా చూడాలని టీబీ సూపర్వైజర్స్‌ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మురళీధర్ డిప్యూటీ డిఎంహెచ్ఓ, డాక్టర్ విజయ్ కుమార్ డిఐఓ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ క్రిష్ణార్జునరావు, వడ్డెబోయిన శ్రీనివాస్ సబ్ యూనిట్ ఆఫీసర్, కె.వి.రాజు హెల్త్ ఎడ్యుకేటర్, డిపిఓ రుక్ముద్దీన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని అయోధ్య పురం జడ్‌పిహెచ్ఎస్, గూడూరులోని జెడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాలలో వేరువేరుగా స్వయం పరిపాలన దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులే విద్యాబోధన చేశారు. స్వయం పరిపాలన దినోత్సవంలో అత్యుత్తమ బోధన చేసిన విద్యార్థులకు ప్రోత్సాక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అయోధ్యపురం పాఠశాల ఉపాధ్యాయులు షాహిద్ అలీ, జగదీశ్వర్, చంద్రమౌళి, నవీన్, వెంకటయ్య, లక్షపతి, రమేష్, కళ్యాణి, జ్యోతిరావు, శ్రీనివాస్, రాంబాబు, వెంకటేశ్వర్లు, గూడూరు ప్రధానోపాధ్యాయులు సుజాత, నోడల్ అధికారి చీరభిక్షపతి, సిఆర్పి శోభన్ రెడ్డి పాల్గొన్నారు



ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టెన్త్ టాలెంట్ టెస్ట్

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ బంగ్లా ఠాగూర్ కళాశాలలో శనివారం జరిగింది. ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్‌కు 800 మంది విద్యార్థులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ విద్యార్థులకు పబ్లిక్ ఎగ్జామ్స్‌లో భయం పోగొట్టడం కోసం ఈ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఫస్ట్ బహుమతి 5000 రూపాయలు,రెండవ బహుమతి 3000 రూపాయలు, మూడో బహుమతి 2000రూపాయలు మనీరూపంలో ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు భూక్య కళ్యాణ్, అజ్మీర అరవింద్, నవీను హనుమంతు, సాయి, అజిత్, కేశవ, ప్రణయ్, బాబురావు, భాస్కర్, ఠాగూర్, కాలేజ్ ప్రిన్సిపల్ మధుసూదన్ రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు కృషి : ఎస్సై మహేష్



నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని పెద్దవంగర నూతన ఎస్సై మహేష్ అన్నారు. శుక్రవారం రాత్రి ఆయన బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఎస్సై గా పని చేసిన పిల్లల రాజు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో మహబూబాబాద్ సీసీఎస్‌లో ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న మహేష్ బదిలీ పై ఇక్కడికి వచ్చారు. ఎస్సై తొర్రూరు డీఎస్పీ సురేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

అటవీ జంతువుల వేట జరగకుండా జాగ్రత్తలు చేపట్టండి

- పులిమడుగు ప్రాంతాన్ని సందర్శించిన పిసిసిఎఫ్

నవతెలంగాణ-గూడూరు

అటవీ జంతువుల వేట జరగకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని పిసిసిఎఫ్, ఐఎఫ్ఎస్ అధికారి పరెగిన్ (చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్) అన్నారు. శనివారం గూడూరు అటవీ శాఖ కార్యాలయం పరిధిలో పులిమడుగు ప్రాంతాన్ని సందర్శించారు. అటవీ జంతువుల సంరక్షణ కోసం తీసుకుంటున్న పలు చర్యల గురించి పీసీసీఎఫ్‌కు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవి పరిరక్షణకు చేపట్టవలసిన పనులపై అవగాహన కల్పించారు. ఈ సందర్శనలో భద్రాద్రి సర్కిల్ సిసిఎఫ్‌బి.భీమనాయక్, వరంగల్ డీఎఫ్ఓ బి.లావణ్య, గూడూర్ డివిజనల్ అటవీశాఖ అధికారి చంద్రశేఖర్, మహబూబాబాద్ డివిజనల్ అటవీ శాఖ అధికారి కృష్ణమాచారి, గూడూర్ రేంజ్ అధికారి సురేష్, గంగారం రేంజ్ అధికారి చల పతిరావు, కొత్తగూడ రేంజ్ అధికారి హజ్జహాద్, సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు, స్ట్రైకింగ్ ఫోర్స్ అడవి శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

సీఐ రాజును కలిసిన బీఆర్ఎస్ శ్రేణులు



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

నూతన సీఐ ముస్కు రాజును శనివారం బీఆర్ఎస్ శ్రేణులు మర్యాద పూర్వకంగా కలిసి, పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు మాచర్ల గణేష్, ఎంపిటిసి పురుమాని రజాక్, బీఆర్ ఎస్వీ నియోజకవర్గ ఇంచార్జ్ లకావత్ చిరంజీవి నాయక్, నాయకులు మల్లేశం, పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన ఎనగందుల ఉప్పల స్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించి నవాబుపేట బీఆర్ఎస్ నాయకులు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేందర్, సీద్దులు, రాజేశ్వర్, శ్రీనివాస్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

కులగణనకు ముందు అన్ని కుల సంఘాలను చర్చలకు పిలవాలి

- మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్







నవతెలంగాణ-మహబూబాబాద్

కుల గణనకు ముందు అన్ని కుల సంఘాలను చర్చలకు పిలవాలని న్యాయపరమైన చిక్కులు రాకుండా చట్టం చేయాలని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ కోరారు. అసెంబ్లీలో బిసి కుల గణన తీర్మానాన్ని సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టడం అందరూ ఆమోదం తెలపడంహర్షిణీయమన్నారు. శనివారం మానుకోట జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే కుల గణన చేపట్టాలని అసెంబ్లీలో తీర్మానం చేయడం సంతోషం అని, ఈ కులగణన చేయడానికంటే ముందు అన్నికుల సంఘాల నాయకులతో ప్రభుత్వం చర్చలు జరపాలని, వివిధ బీసీ కులాల ఆర్థిక స్థితిగతులు ఎలా ఉన్నాయో..? ఆయా కులాల విద్య, ఉద్యోగ, ఆర్థిక అంశాలను ఈ కుల గణనలో చేర్చాలని,కుల గణనలో న్యాయ పరమైన చిక్కులు రాకుండా ఉండాలంటే చట్టం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చిరుత వెంకటేశ్వర్లు, దండు చిరంజీవి, జిల్లాప్రధాన కార్యదర్శి దుండి అశోక్, నియోజకవర్గ అధ్యక్షులు సింగానీ మహేష్, చెన్నబోయిన శ్రీనాథ్, గుండ్రపల్లి శ్రీనివాస్ ముదిరాజ్‌లు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి జలాభిషేకం

కాంగ్రెస్‌తోనే బీసీల అభివృద్ధి అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, మానుకోట జిల్లా కాంగ్రెస్ నాయకులు శంతన్ రామరాజు అన్నారు. బీసీ కులగణన చేయాలని అసెంబ్లీ తీర్మానం చేసిన నేపథ్యంలో బీసీ నేతలు స్థానిక ఇందిరా సెంటర్‌లో శనివారం సంబరాలు చేసుకున్నారు. తొలుత తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి వినూత్నంగా పవిత్ర గంగానదీ జలంతో జలాభిషేకం నిర్వహించారు. అనంతరంటపాసులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల నేతలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా బీసీ కులగణనకు పచ్చజెండా ఊపడం బీసీల పట్ల ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందన్నారు. సమాజంలో సగానికిపైగా ఉండి ఉత్పత్తి శ్రేణి వర్గాలుగా రాష్ట్రానికి ఆర్థిక వెన్నముకగా ఉన్న బీసీలను బీఆర్ఎస్ సర్కార్ మోసం చేసిందని ఆగ్రహం వెళ్లగక్కారు. ప్రస్తుత బీసీ కులగణన ద్వారా విద్య, వైద్య, రాజకీయ, పదోన్నతి రంగాల్లో అనూహ్యమైన మార్పులు సంభవిస్తాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం బీసీల ప్రాబల్యం పెరుగుతుందన్నారు. బీసీ సబ్‌ప్లాన్ నిధులతో అట్టడుగు కులాలకు న్యాయం జరుగుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘు నాయకులు బండోజు ఉపేంద్రా చారి, ఆరుద్ర వెంకటాచారి, నారాయణ్‌సింగ్,మహ్మద్ అసిఫ్, పింద్రాల రాందాసు, రామరాజు ఉపేందర్ పటేల్, జహీరుద్దీన్, గుండోజు దేవేందర్, సిరిపురం వీరన్న, గుంజె హన్మంతు, గాంద్రాతి మల్లేష్, తోట సురేష్, అలువాల లాలయ్య, వాసు, మైదం వీరన్న, నాళ్ల, ఆవేత్ కుమార్ పటేల్, ఖాజా, జియా, బాబు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కుల గణనతో బీసీలకు రాజకీయ భవిష్యత్తు ఆలయ మాజీ చైర్మన్ కృష్ణమూర్తి యాదవ్

పాలకుర్తి : కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగనలతో బీసీలకు రాజకీయ భవిష్యత్తు ఉంటుందని ఆలయ మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి యాదవ్ అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం అసెంబ్లీలో కుల గణనపై కాంగ్రెస్ ప్రభుత్వం తీర్మానం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు బైకాని ఐలేష్ యాదవ్‌తో కలిసి జ్యోతిరావు పూలే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, కుల గణనతో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ శాతం పెరుగుతుందని, బీసీలకు రాజ్యాధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోగు శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కారు పోతుల శ్రీనివాస్ గౌడ్ గడ్డం యాకసోమయ్య, అనుముల మల్లారెడ్డి, యూత్ అధ్యక్షులు మాదాసు హరీష్ సలేంద్ర వెంకటయ్య, భూమా రంగయ్య, బిక్షపతి, కత్తుల నరేష్, పెనుగొండ రమేష్, మజ్జిగ శ్రీశైలం, చిలువేరు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : బీసీ కుల గణన చేయడం బీసీ కులాలకి ఎంతో మేలని, సీఎం రేవంత్ రెడ్డికి కేసముద్రం మండలం పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు అభినందనలు తెలిపారు. శనివారం బీసీ కులగణనకు అసెంబ్లీలో ఆమోదించిన సందర్భంగా కాంగ్రెస్ కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరావు ఆధ్వర్యంలో కేసముద్రం మండల కేంద్రంలోని జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి, పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వంలో బీసీలకు చిన్నచూపు చూసిందని, కాంగ్రెస్ బీసీ కుల గణన చేయాలని ఆమోదించడం సంతోషకరమైన విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షులు రావుల మురళి, బండారు దయాకర్, మాజీ జెడ్పిటిసి కదిరే సురేందర్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అల్లం గణేష్, మైనార్టీ మండలాధ్యక్షుడు ఎండీ రఫీ ఖాన్, దామంకొండా ప్రవీణ్, చిలువెరు సమ్మి గౌడ్, వసంతరావు, వోలం రమేష్, మాసాడి శ్రీనివాస్, తరాల సుధాకర్, ఎండి నవాజ్ అహ్మద్, చిట్ల సంపత్, బొడ విక్కి, నూకల వెంకటేశ్వర్లు, పోలేపల్లి వెంకటరెడ్డి, కొండ సురేష్, కమల్, ఎండీ సమీర్, యశ్వంత్ గౌడ్, బన్నిశెట్టి వెంకటేష్,పబ్బతి సారంగం, పందిరి రాజు,ఎండీ నురి, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చూపించాలి

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ



నవతెలంగాణ-పాలకుర్తి

రాబోవు పార్లమెంట్ ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చూపించి అధిక మెజార్టీటీ సాధించే విధంగా యూత్ కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రంలో గల కాంగ్రెస్ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసు హరీష్ గౌడ్ జరిగిన యూత్ కాంగ్రెస్ మండల విస్తృతస్థాయి సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ధారావత్ రాజేష్ నాయక్‌తో కలిసి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నాయకుల కృషి అభినందనీయం అన్నారు. అసెంబ్లీ ఎన్నికలను స్ఫూర్తిగా తీసుకొని పార్లమెంటు ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త సైనికుల వలె పనిచేయాలని పిలుపునిచ్చారు. హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని మహిళలకు అందించే చీరల పంపిణీ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ముందుండాలని సూచించారు. రెండు నెలల్లోనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో రాష్ట్రంలో 17కు 17 పార్లమెంటు స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు రాజు, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జలగం కుమార్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గాదెపాక భాస్కర్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు లావుడ్యా భాస్కర్ నాయక్, బీసీ సెల్ అధ్యక్షులు బైకాని ఐలేష్ యాదవ్,పాలకుర్తి పట్టణ యూత్ అధ్యక్షులు కత్తుల నరేష్, కమ్మగాని మహేష్, రాజు, బాబు, అశోక్, రవి, శ్రవణ్, నరేష్, నాగరాజు, మధు, కుమార్, అనిల్, నాగన్న పాల్గొన్నారు.

సమ్మక్క తల్లికి మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని తాడ్వాయి మండలంలో నెలకొన్న సమ్మక్క సారలమ్మ జాతరఈనెల 21 నుంచి ప్రారంభం కానుంది. కాగా గత నెల రోజుల నుంచి రోజుకు వేలాది మంది భక్తులుజాతరలో ముందస్తు మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఇప్పటికే గత నెల రోజుల్లోనే 10 లక్షల మంది మేడారం సమ్మక్క, సారలమ్మ తల్లులను దర్శించుకున్నట్లు సమాచారం. జాతరలో కోళ్ళు, మేకలను బలి ఇవ్వడంతో పాటు నిలువెత్తు బంగారం (బెల్లం)తో కూడా సమ్మక్క తల్లికి భక్తులు మొక్కులు తీర్చుకుంటారు. ప్రతీ రెండేళ్లకు ఒకసారి జరిగే సమ్మక్క, సారలమ్మ జాతర రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రీయ పండుగలలో ఒకటిగా ఇదివరకే గుర్తింపు పొందింది. జాతర ప్రాంగణంలో బంగారం (బెల్లం) ధరలను దృష్టిలో పెట్టుకొని భక్తులు గ్రామాల్లోనే ఎత్తు బంగారాన్ని కొనుగోలు చేసి మేడారం జాతరకు వెళ్ళుతున్నారు.

విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు అందజేత



నవతెలంగాణ-జఫర్‌గడ్

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు ఇతర సామాగ్రిని ఎస్సై మహేందర్ పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల ప్రోత్సాహం కోసం తన వంతు కృషిగా శనివారం మండల కేంద్రంలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. ఎస్సై మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణేష్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం ప్రతాపరెడ్డి, వేణుగోపాల్, శ్రీలత, సుస్మిత పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు, ఉన్నత లక్ష్యాలు పెంపొందించుకోవాలి

- జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి

నవతెలంగాణ-జనగామ

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు ఉన్నత లక్ష్యాలను పెంపొందించుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బైరి శ్రీనివాస్ అన్నారు. శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ధర్మకంచ, జనగామ నందు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఇంచార్జి ప్రిన్సిపాల్ శతి నందిని పటేల్ అధ్యక్షతన నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో డిఐఈఓ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. త్వరలో నిర్వహించనున్న ఇంటర్ పబ్లిక్ పరీక్షలలో మంచి ఉత్తమ ఫలితాలు పొంది, ఉన్నత లక్ష్యం ఎంచుకోవడం మంచిదని కోరారు. ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా పరీక్షల నిర్వహణ అధికారులు ఆంజనేయరాజు, వేముల శేఖర్,కళాశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గట్టు వెంకటేశ్వర్లు, కళాశాల స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ వస్కుల శ్రీనివాస్,అధ్యాపకులు రామస్వామి, అఫ్జల్, రంగన్న, శ్రీకాంత్ రెడ్డి, గణేష్, రజిత, ఇశ్రాత్ భాను, సబిహా బేగం, కాపర్తి శ్రీనివాస్, మరిపెల్ల రవిప్రసాద్, ప్రియదర్శిని, రేఖ, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల వేతనాలు సకాలంలో అందించాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

సమగ్ర శిక్ష ఉద్యోగుల వేతనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని శనివారం జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందించారు.ఈసందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ నాయకులు తాడూరి రమేష్ మాట్లాడుతూ సమగ్ర శిక్షలో జిల్లాలో దాదాపు గా 425మంది డీపీఓ , కేజీబివి, యూఆర్ఎస్, ఎమ్మార్సి సిబ్బంది, కాంప్లెక్స్, పాఠశాలల్లో వివిధ హోదాలలో గత 20ఏండ్లుగా చాలీచాలని వేతనాలతో, ఉద్యోగం క్రమబద్దీకరణ అవుతుందనే ఆశతో పనిచేస్తున్నామని అన్నారు. ప్రస్తుత నిత్యవసరాల దరాఘాతంతో చాలీ చాలని వేతనాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. ఇప్పటికైనా తమ సమస్యలను పరిష్కార దిశగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈకార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం బాధ్యులు నరేశ్, శ్రీనివాస్, గోరంట్ల యాదగిరి, బక్కం రాజ్ కుమార్, రౌత్ రాం గోపాల్, బాకీ వెంకటేశ్వర్లు, రొయ్యల రాజు, మార్గం నర్సింహులు, రాధిక, పుష్పలత, అనూష, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్‌లో ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు క్యాంపు కార్యాలయంలో శనివారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.పార్టీ ముఖ్యనాయకులు బానోతు రవికుమార్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంగళంపల్లి కన్నా, జెరిపోతుల వెంకన్న గౌడ్, పుచ్చకాయల రామకృష్ణ, అయిలి సంతోష్ గౌడ్, నరేష్, సురేష్, నునావత్ ప్రసాద్ పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాం మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కేసీఆర్‌కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షులు గద్దె రవి, ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్దన్, బోనగిరి గంగాధర్, కర్పూరపు గోపి, చిదిరాల శరత్, గుండ్లపెల్లి వీరేందర్, ఎడ్ల శ్రీనివాస్, అలాజ్బూర్ కృష్ణ, శ్రీకాంత్, శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను మండల వ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, మండల సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్ ఆధ్వర్యంలో నాయకులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు అలుపెరుగని పోరాటం చేసిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న, ఎంపీటీసీ బానోత్ రవీందర్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బోనగిరి లింగమూర్తి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలుక బిక్షపతి, కూకట్ల వీరన్న, బానోత్ శ్రీను, తంగళ్ళపల్లి మల్లికార్జున చారి, రాసాల సమ్మయ్య, చింతల భాస్కర్, వేముల రఘు, మొత్రి గాడుదుల శ్రీనివాస్, జాటోత్ హేమాని, అనపురం రవి, దుంపల వేణు, జాటోత్ శంకర్, గిరగాని రవి పాల్గొన్నారు.

బయ్యారం : మండలంలోని గంధంపల్లి సెంటర్లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుక సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షులు తాత గణేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, ఏనుగుల ఐలయ్య, శివాజీ, నీలారపు సంపత్, శరత్ బాబు, రాజేష్, ఇస్లావత్ వీరన్న, ఉదయ్, రాము, సుధాకర్, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గూడూరు : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా గూడూరు మండల కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గూడూరు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వేం వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాన్ని సాధించి10 సంవత్సరాలలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీరవేల్లి వేణు గోపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఆరే వీరన్న, మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్ యాదవ్, గూడూరు టౌన్ అధ్యక్షులు చీదురు వెంకన్న, సీనియర్ నాయకులు వాంకుడోత్ కటార్ సింగ్, కోఆప్షన్ సభ్యులు ఎండి రహీం, సీనియర్ నాయకులు భానోత్ నరసింహ నాయక్, రైతు కోఆర్డినేటర్ సంపంగి రామ్ చందర్, గూడూరు మండల టిఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బోడ ఎల్లయ్య, సంపంగి రామన్న,ఏదునూరు వెంకన్న, బెజ్జం రమేష్,మండల కుమార్,ఆలకుంట వెంకటేష్ వాంకుడోత్ వెంకన్న, నాగేల్లి శ్రీనివాస్, మాలోత్ రాజారామ్, దోమ సారయ్య, బత్తుల యాదగిరిలు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘనపూర్ : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే స్వరాష్ట్రం సాధ్యపడిందని కడియం ఫౌండేషన్ ఛైర్ పర్సన్ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శుక్రవారం మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను నియోజక వర్గ కేంద్రంలోని ఆపార్టీ కార్యాలయంలో రాష్ట్ర రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు బెల్దే వెంకన్న అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎడవెల్లి క్రిష్ణారెడ్డి, చింతకుంట్ల నరేందర్ రెడ్డి, మారుజోడు రాంబాబు, బూర్ల శంకర్, పోగుల సారంగపాణి, నాగరబోయిన యాదగిరి, మామిడాల లింగారెడ్డి, నీల గట్టయ్య, గుజ్జరి రాజు, చల్లా చందర్ రెడ్డి, పీఏసీఎస్ కర్నాకర్ రావు, ఎంపిపి చిట్ల జయశ్రీ, వెలేర్ జెడ్పీటీసీ సరిత, నామాల బుచ్చయ్య, నీల గట్టయ్య, ఎంపిటిసిలు గన్ను నర్సింహులు, బెల్లపు వెంకటస్వామి, పురుమాని రజాక్, గుర్రం రాజు, మాజీ ప్రజాప్రతినిధులు నీరటి ప్రభాకర్, రాజ్ కుమార్, గుర్రం ఫాతి కుమార్, కడియం యువసేన ఎల్మకంటి నాగరాజు, జీడి ప్రసాద్, సంపత్ రాజ్, అన్నెపు ఐలయ్య, రాజేష్ పాల్గొన్నారు.

లింగాలఘనపురం : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా జిల్లా నేత బొల్లంపల్లి నాగేందర్ కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట ఎంపీటీసీ తీగల సిద్దు గౌడ్, మాజీ ఎంపీటీసీ ఉప్పల మధు, బూడిద రాజయ్య, తీగల శ్రీనివాస్,కోతి రాజు,ముబ్బు కరుణాకర్, కొత్తకొండ గంగాధర్, ఓరుగంటి రాజు, ధీకొండ సాయి పాల్గొన్నారు.

ఇనుగుర్తి : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గాయత్రి గ్రానైట్స్ అధినేత ఒద్దిరాజు కిషన్ ఆధ్వర్యంలో మాజీ సీఎం ఘనంగా నిర్వహించారు. తమ స్వగృహంలో వద్దిరాజు కిషన్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య, కార్యదర్శి గండు నాగన్న కేక్ కట్ చేసి నాయకులు, ప్రజా ప్రతినిధులు మిఠాయిలు పంచుకున్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్వీట్స్, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. చిన్ననాగారంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు మద్దెల సుధాకర్, డివిజన్ యూత్ ఉపాధ్యక్షులు బండారి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి, ఇనుగుర్తి గ్రామ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య, కార్యదర్శి గండు నాగన్న, ఎంపీటీసీ పింగిలి రజిత శ్రీనివాస్, మంజుల మంగ్య నాయక్, చిన్ననాగరం అధ్యక్షుడు మద్దెల సుధాకర్, డివిజన్ యూత్ అధ్యక్షుడు బండారు శ్రీనివాస్ రెడ్డి, తెలుగు కవి శీలం రాజిరెడ్డి, మాజీ సర్పంచులు రామ్మూర్తి, శోభన్ బాబు, అరుణ హరిచంద్, రామన్న ఉప సర్పంచులు దేవేందర్, నరేందర్, నాయకులు మల్లయ్య, మల్లారెడ్డి, వెంకన్న, శ్రీనివాస్, రాజన్న పాల్గొన్నారు.

గార్ల : మాజీ ముఖ్య ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను టిఆర్ఎస్ అధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.స్దానిక టిఆర్ఎస్ కార్యాలయంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ వేడుకలలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, టౌన్ అధ్యక్షులు గాజుల గణేష్ గౌడ్, సీనియర్ నాయకులు కోట ఉత్తరయ్య, మందన భాస్కర్ రావు, షాఫీయుద్దిన్, వెంకట్, సిరిమర్తి చంద్రశేఖర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలి : హెచ్ఎం కనకయ్య

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించి, లక్ష్యాన్ని సాధించి, తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని తాళ్లపూసపల్లి జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య అన్నారు. శనివారం తాళ్లపూసపల్లి జెడ్పీ హైస్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో హెచ్ఎం. కోట కనకయ్య మాట్లాడుతూ విద్యార్థులలో నిగూఢంగా ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను హెచ్ఎం.కనకయ్య అభినందించారు. డీఈవోగా బి.అభినయ్, ఎంఈఓగా కె.డేవిడ్ రాజ్, హెచ్ఎంగా జె.కళ్యాణ్ రామ్ వ్యవహరించారు.

పదవ తరగతి విద్యార్థులు ఒత్తిడిని అందరూ ఉత్తీర్ణులు కావాలి

గూడూరు : పదవ తరగతి విద్యార్థులు ఒత్తిడిని అధిగమించి అందరూ ఉత్తీర్ణత కావాలని సైకాలజిస్ట్ డాక్టర్ రాధిక, డాక్టర్ రవీందర్, జిల్లా ఏఎమ్ఓ అజాద్ చంద్రశేఖర్ అన్నారు. శనివారం గూడూరు మండల కేంద్రంలో జెడ్పీపీఎస్ బాలుర పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మండల నోడల్ అధికారి చీర భిక్షపతి అధ్యక్షతన పదవ తరగతి విద్యార్థులకు ఉత్తీర్ణత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని జెడ్పీపీఎస్ బాలుర, జెడ్పీపీఎస్ పోనుగోడు, ఏహెచ్ఎస్ బాలుర గూడూర్, కేజీబీవీ గూడూర్ పాఠశాల విద్యార్థులు 106 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రాధిక మాట్లాడుతూ విద్యార్థులు క్రమంతప్పకుండా పుస్తకపాఠంతో పాటు సరైన ప్రణాళికతో పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హరిశంకర్, మహమ్మద్ అలీ, మంగీలాల్,సునీత,నిర్మల,రజిత,దేవేందర్, సదాశివ, శ్రీధర్, లక్ష్మిలు పాల్గొన్నారు.